



మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 38 | పేజీలు : 12 | ఎడిటర్ : డా.దామా విజయ్ కుమార్ | శుక్రవారం 7 ఫిబ్రవరి 2025 | వెల : 2-00

# 4 నెలలు.. 3 హామీలు

- అమలుకు కార్యాచరణ.. కేబినెట్ కీలక నిర్ణయం
- విద్యా సంవత్సరం ప్రారంభంలోనే తల్లికి వందనం
- జూలైకి డీఎస్సీ నియామక ప్రక్రియ పూర్తి
- మేలో రైతుల ఖాతాల్లో అన్నదాత సుఖీభవ
- విద్యుత్తు చార్జీలు తగ్గించడంపై దృష్టి
- రెవెన్యూ సమస్యలపై ఆర్డీవోకే అప్పీల్ అధికారం
- నీరు-చెట్టు పెండింగ్ బిల్లులు 900 కోట్లకు మోక్షం
- హాస్టళ్లు, మధ్యాహ్న భోజనానికి నాణ్యమైన బియ్యం
- జీఎస్డీపీ పెంపునకు నియోజకవర్గానికో బృందం
- అధికారుల శిక్షణకు అత్యాధునిక కేంద్రం ఏర్పాటు
- రూ.6,78,345 కోట్ల పెట్టుబడులు!
- ఒప్పందాలు జరిగిన 34 ప్రాజెక్టుల
- ప్రతిపాదనలకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం
- బడుగు, మహిళా పారిశ్రామికవేత్తలు,
- దివ్యాంగులకు 45% పెట్టుబడి రాయితీ



**స్వర్ణసాగరం అమరావతి**

ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలుపై వెనకడుగు వేసే ప్రసక్తే లేదని, వీలైనంత త్వరగా అమలు చేసేలా కార్యాచరణ సిద్ధం చేయాలని రాష్ట్ర కేబినెట్ భేటీలో నిర్ణయించారు. జూలై నాటికి తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలను అమలు చేయడంతో పాటు డీఎస్సీ నియామక ప్రక్రియ పూర్తి చేసే దిశగా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. గురువారం వెలగపూడి సచివాలయం లో జరిగిన కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. తల్లికి వందనం పథకాన్ని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని, జనాభా నిర్వహణకు ఉపయోగపడుతుందని చంద్రబాబు అన్నారు. చాలామంది మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి తల్లిదండ్రులు పిల్లలను చదివించలేక ఒకరు లేదా ఇద్దరికే పరిమిత మవుతున్నారని, ఎంతమంది పిల్లలున్నా ప్రభుత్వం చదివిస్తుందన్న భరోసా వారికి తల్లికి వందనం ఇస్తుందన్నారు.

**విద్యార్థులకు నాణ్యమైన బియ్యం**

సంక్షేమ వసతి గృహాలకు, మధ్యాహ్న భోజన పథకానికి ఇస్తున్న బియ్యం నాసిరకంగా ఉందని మానవ వనరుల శాఖ మంత్రి లోకేశ్ కేబినెట్‌లో ప్రస్తావించారు. దీన్ని మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని, త్వరలో నాణ్యమైన బీపీటీ బియ్యాన్ని అందిస్తామని పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు.

**మళ్లీ ఆర్డీవోలకే అధికారం**

రెవెన్యూ సమస్యల పరిష్కారాన్ని వేగవంతం చేయడానికి ఏం చేయాలన్న దానిపై కేబినెట్‌లో చర్చ జరిగింది. గతంలో ఆర్డీవో స్థాయి లోనే అప్పీల్ చేసుకునే అధికారం ఉండేదని, వైసీపీ హయాంలో ఆర్డీవోను పక్కన పెట్టి డీఆర్వోకు - మిగతా 2లో

## మంత్రులకు ర్యాంకులు.. పనితీరు.. మంత్రులకు ర్యాంకులు

- అగ్రస్థానంలో ఫరూక్.. ఆఖరి ర్యాంకు వాసంశెట్టి సుభాష్
- సీఎం చంద్రబాబుకు ఆరో ర్యాంకు
- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు పదో ర్యాంకు



# జగన్‌కు మతి భ్రమించింది

- పయ్యావుల కేశవ్
- 30 ఏళ్లు తానే సీఎం అని జగన్ కలలు కంటున్నారంటూ కేశవ్ ఎద్దేవా
- కేడర్ లో నమ్మకం నింపడానికి ప్రయాసపడుతున్నారని వ్యాఖ్య
- జగన్ కలలు కల్లలుగానే మిగిలిపోతాయన్న కేశవ్

**స్వర్ణసాగరం అమరావతి**

వైసీపీ అధినేత జగన్ పై ఏపీ ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 30 ఏళ్లు తానే సీఎం అని జగన్ కలలు కనడంలో తప్పు లేదని... అయితే ఆ కలలను నిజం అనుకోవడంలోనే ఇబ్బంది ఉందని అన్నారు. జగన్ ఆ మాత్రం కలలు కనకపోతే... ఆయనకు, ఆయన కేడర్ కు నిద్ర పట్టదని ఎద్దేవా - మిగతా 3లో

# బీసీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తు గడువు పెంపు

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- ఈ నెల 12 వరకూ దరఖాస్తుల స్వీకరణ
- 2 నెలల్లో యూనిట్లు గ్రౌండయ్యేలా చర్యలు
- అర్హులకే ఆర్థిక చేయూతనివ్వండి : మంత్రి సవిత



**స్వర్ణసాగరం విజయవాడ**

ప్రభుత్వమందిస్తున్న బీసీ కార్పొరేషన్ల రుణాలను అర్హులందరికీ అందజేయాలని, గడువులోగా యూనిట్లు గ్రౌండింగయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖమంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. లబ్ధిదారుల నుంచి వస్తున్న వినతులను దృష్టిలో పెట్టుకుని బీసీ, ఈడబ్ల్యూఎస్, కాపు సహా వివిధ కార్పొరేషన్ల ఆధ్వర్యంలో మంజూరు చేస్తున్న యూనిట్లకు దరఖాస్తుల గడవును ఈ నెల 12 వ తేదీన వరకూ పెంచుతున్నట్లు వెల్లడించారు. గురువారం విజయవాడ నగరం గొల్లపూడిలో ఉన్న బీసీ భవన్ లో రాష్ట్రంలో వివిధ బీసీ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లతో - మిగతా 3లో



## బీజేపీకి మొదటి ప్రాధాన్యత దేశమే

- కులమత ద్వేశాలను కాంగ్రెస్ రెచ్చగొట్టే ప్రయత్నం
- కాంగ్రెస్‌ను చీల్చి చెండాడిన మోదీ
- ప్రజల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నం చేస్తుంది
- మా విధానాలలో "నేషన్ ఫస్ట్" అనే స్ఫూర్తిని పరిగణించాం
- 2014 తర్వాత దేశం ఒక కొత్త నమూనాను చూసింది
- కాంగ్రెస్ స్వార్థపూరిత రాజకీయాలు అందరినీ మోసం చేశాయి
- వీరి సమయంలో దేశం అత్యవసర పరిస్థితిని కూడా చూసింది

# డబుల్ వర్క్ చేయాల్సి వస్తోంది

- మంత్రి నిమ్మల ఆగ్రహం
- గత అయిదేళ్ళ పాలనలో ఇరిగేషన్ శాఖతో పాటు అన్ని వ్యవస్థలనూ వైసీపీ భ్రష్టుపట్టించింది
- ఏపీలో ముఖ్యమంత్రి చేయని విధ్వంసం గత ఐదేళ్లలో జరిగింది
- గత పాలనలో జరిగిన నష్టాలు పూడ్చడానికి మంత్రులు, ఉద్యోగులు డబుల్ వర్క్ చేయాల్సి వస్తోంది



**స్వర్ణసాగరం విజయవాడ**

ఏపీ ఇరిగేషన్ ఎన్జీవోస్ అసోసియేషన్ డైరీను మంత్రులు నిమ్మల రామానాయుడు, సత్య కుమార్ యాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. గత అయిదేళ్ళ పాలనలో ఇరిగేషన్ శాఖతో పాటు అన్ని వ్యవస్థలనూ వైసీపీ భ్రష్టుపట్టించిందని మంత్రి నిమ్మల రామానాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీలో ముఖ్యమంత్రి చేయని విధ్వంసం గత ఐదేళ్లలో జరిగిందన్నారు. డ్రెయిన్స్ , గేట్లు, షట్టర్లు, లాక్స్, రోప్స్ కు గ్రీజు వంటి కనీస మైంటనేన్స్ కూడా చేయలేదన్నారు. గత పాలనలో జరిగిన నష్టాలు పూడ్చడానికి మంత్రులు, ఉద్యోగులు డబుల్ వర్క్ చేయాల్సి వస్తోందని అన్నారు. ఈ క్రమంలోనే 2027 డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి చేసే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఒకటి రెండు సంవత్సరాల్లో హంద్రీనీవా, వెలిగొండ, చింతలపూడి, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి వంటి ప్రాధాన్యత ప్రాజెక్టులు - మిగతా 3లో



# ఫిబ్రవరి 10న పరీక్షా పే చర్చ

- ఆహ్వానం పలికిన కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్
- ఈ ఏడాది కూడా ఈ కార్యక్రమాన్ని ఫిబ్రవరి 10వ తేదీన ఢిల్లీలోని భారత్ మండపం టౌన్ హాల్‌లో నిర్వహించనున్నారు
- ఈ సారి పరీక్షా పే చర్చ 2025 కార్యక్రమాన్ని కొత్త ఫార్మాట్‌లో సరికొత్తగా నిర్వహిస్తున్నాం
- ప్రధాని మోదీ విద్యార్థులను ఉత్సాహపరిచేందుకు, పరీక్షల ఆందోళన, ఒత్తిడిని అధిగమించడంలో సహాయపడటానికి అనుకూల చిట్కాలతో తిరిగి మీ ముందుకు వస్తున్నారు.

# ఏపీలో ప్రశ్నించే స్వరాలు పెరిగాయి

- చంద్రబాబు చొక్కాలు పట్టుకునే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి
- చంద్రబాబును నమ్మడమంటే పులినోట్లో తలపెట్టడమేనని అప్పుడే చెప్పా
- చీటింగ్‌లో చంద్రబాబు పీహెచ్ డీ చేశారంటూ తీవ్ర వ్యాఖ్యలు
- తాడేపల్లిలోని వైసీపీ కార్యాలయంలో జగన్ ప్రెస్ మీట్
- చంద్రబాబు అబద్ధాలు, మోసాలను ప్రజలకు వివరిస్తామన్న మాజీ సీఎం
- విజయసాయిరెడ్డికైనా, మరెవరికైనా... విశ్వసనీయత ముఖ్యం: జగన్
- భయపడో, రాజీపడో వెళ్లిపోతే ఎలాగని జగన్ ప్రశ్న
- ఐదేళ్లు కష్టపడితే మన సమయం వస్తుందని వ్యాఖ్య



**స్వర్ణసాగరం అమరావతి**

చంద్రబాబు మోసాల్లో పీహెచ్‌డీ.. నటనలోనూ మేటి అని వైయస్ఆర్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ఆర్థిక వ్యవస్థపై చంద్రబాబు వక్రీకరణ చేస్తున్నారు. బాబు హయాంలో దేశంలో ఏపీ జీడీపీ వాటా 4. 47 శాతం ఉంది. వైఎస్సార్‌సీపీ హయాంలో దేశంలో ఏపీ జీడీపీ వాటా రాష్ట్ర వాటా 4.80కి పెరిగింది. దావోస్ పర్యటనలకు వెళ్లి.. ఎన్నో అబద్ధాలు చెప్పారు 12 మంది ఎంపీలున్న బీహార్.. బడ్జెట్‌లో - మిగతా 3లో



# అక్రమ వలసదారుల తరలింపు కొత్తేమీ కాదు

- అక్రమవలస దారులకు సంకెళ్లు..
- స్పందించిన విదేశాంగ మంత్రి
- అక్రమ వలసదారులను భారత్ కు తిప్పి పంపిన అమెరికా
- రాజ్యసభలో ప్రకటన చేసిన కేంద్ర విదేశాంగ మంత్రి
- 2009 నుంచి ఇలాంటి బహిష్కరణలు జరుగుతూనే ఉన్నాయని వెల్లడి

# బీజేపీకి మొదటి ప్రాధాన్యత దేశమే

**న్యూఢిల్లీ :** సమాజంలో కాంగ్రెస్ కులమత ద్వేశాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఈ క్రమంలో ప్రజల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నం చేస్తుందని రాజ్యసభలో ధన్యవాద తీర్మానంపై చర్చించిన క్రమంలో పేర్కొన్నారు. మా విధానాలలో "నేషన్ ఫస్ట్" అనే స్ఫూర్తిని పరిగణించామని పేర్కొన్నారు. 2014 తర్వాత దేశం ఒక కొత్త నమూనాను చూసిందని చెప్పారు. కాంగ్రెస్ స్వార్థపూరిత రాజకీయాలు అందరినీ మోసం చేశాయని మోదీ వ్యాఖ్యానించారు.



**బాబా సాహెబ్ ఆలోచనలు..**

మేము బాబా సాహెబ్ ఆలోచనలను ముందుకు తీసుకెళ్లి పేదలకు సహాయం చేశామని మోదీ అన్నారు. కాంగ్రెస్ దానిని గతంలో తీవ్రమైన సంక్షోభంగా మార్చిందని గుర్తు చేశారు. 2014లో మా ప్రభుత్వం ఈ ఆలోచనను పూర్తిగా మార్చేసింది. నైపుణ్యాభివృద్ధి, పారిశ్రామిక వృద్ధికి మేము ప్రాధాన్యత ఇచ్చామని చెప్పారు. ఆ క్రమంలో మొదటిసారి వ్యాపారంలోకి వస్తున్న వారికి ముద్ర పథకం ద్వారా ఎలాంటి హామీ లేకుండా రుణం ఇస్తున్నట్లు వెల్లడించారు.

**రంగులు మార్చడంలో..**

మనం చరిత్రను పరిశీలిస్తే కాంగ్రెస్ బాబా సాహెబ్ అంబేద్కర్‌ను ద్వేషించిందని, ఆయనపై ఎంత కోపంగా ఉందో మనకు తెలుస్తుందన్నారు మోదీ. బాబా సాహెబ్‌ను భారతరత్నకు ఎప్పుడూ అర్హులుగా పరిగణించలేదన్నారు. కానీ ప్రస్తుతం ఈ దేశ ప్రజలు బాబా సాహెబ్ భావాలను గౌరవించారు. ఈ సమయంలో కాంగ్రెస్ తప్పక జై భీమ్ అనాల్సి వస్తుందన్నారు. వాళ్ళు ఎప్పటికప్పుడు రంగులు మార్చుకుంటారని ఎద్దేవా చేశారు. రాష్ట్రపతి ప్రసంగం స్ఫూర్తిదాయకంగా, ప్రభావవంతంగా, భవిష్యత్తు పనుల కోసం మనందరికీ మార్గదర్శకంగా ఉందన్నారు.

**నెహ్రూ సమయంలో కూడా..**

దేశానికి తొలి ప్రభుత్వ సమయంలో నెహ్రూ గారు ప్రధానమంత్రిగా ఉన్నారు. ఆ క్రమంలో ముంబైలో కార్మికుల సమ్మె జరిగింది. అందులో ప్రముఖ గీత రచయిత మజ్రూహ్ సుల్తాన్‌పురి బానిస అనే పాటను పాడారు. దీనికి గాను నెహ్రూ జీ అయనను జైల్లో పెట్టారు. ఆ క్రమంలో ప్రముఖ నటుడు బలరాజ్ సాహ్నీ ఊరేగింపులో పాల్గొన్నారు. ఆయనను కూడా జైల్లో పెట్టారు. లతాజీ సోదరుడు హృదయనాథ్ మంగేష్కర్ ఆల్ ఇండియా రేడియోలో వీర్ సావర్కర్ పై ఒక కవిత పఠించాలని అనుకున్నారు. దీని కారణంగా అయనను ఆకాశవాణి నుంచి బహిష్కరించారు.

**రాజ్యాంగ స్ఫూర్తిని..**


వీరి సమయంలో దేశం అత్యవసర పరిస్థితిని కూడా చూసిందన్నారు మోదీ. రాజ్యాంగాన్ని ఎలా తుడిచిపెట్టారో గుర్తు చేశారు. రాజ్యాంగ స్ఫూర్తిని తుంగలో తొక్కారు. ఇదంతా వారి అధికారం, ఆనందం కోసమే జరిగింది. అత్యవసర పరిస్థితి సమయంలో ప్రముఖ కళాకారుడు దేవ్ ఆనంద్‌ని అత్యవసర పరిస్థితికి మద్దతు ఇవ్వమని కోరారు. దేవ్ ఆనంద్ నిరాకరించారు. దీంతో దూరదర్శన్‌లో దేవ్ ఆనంద్ సినిమాలు నిషేధించబడ్డాయి. ఆ తర్వాత కిషోర్ కుమార్ కాంగ్రెస్ తరపున పాడటానికి నిరాకరించారు. దీంతో కాంగ్రెస్ పార్టీ ఆల్ ఇండియా రేడియోలో కిషోర్ పాటలను నిషేధించింది.

**దశాబ్దాలుగా పెండింగ్ ప్రాజెక్టులకు..**

గతంలో పనులు ఎలా జరిగేవో ప్రధాని మోదీ ఉదాహరణతో సహా చెప్పారు. ఉత్తరప్రదేశ్‌లో వ్యవసాయం కోసం సరయు కాలువ ప్రాజెక్టు ఉంది. దీనికి 1972లో ఆమోదం లభించింది. అది 5 దశాబ్దాలుగా అలాగే కొనసాగింది. కానీ 2021లో మేము వచ్చి దీన్ని ప్రారంభించాము. జమ్మూ కశ్మీర్‌లోని ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా ప్రాజెక్టుకు 1994లో ఆమోదం లభించింది. 3 దశాబ్దాల తర్వాత మేము దానిని 2025లో పూర్తి చేశాము. ఒడిశాలోని హరిదాస్‌పూర్-సారదీప్ రైల్వే లైన్ 1996లో ఆమోదించబడింది. మేము దీన్ని 2019లో కూడా కంప్లీట్ చేశాం. అసోంలోని బోగి బ్రిట్ 1989లో మంజూరు చేశారు. ఇది 2018లో పూర్తయింది. కాంగ్రెస్ హయాంలో ప్రాజెక్టులను ఆలస్యం చేయడం ఒక సంస్కృతిగా మారిపోయిందన్నారు మోదీ. ఈ కాంగ్రెస్ సంస్కృతిని వదిలించేందుకు మేము 'ప్రగతి' అనే వ్యవస్థను సృష్టించి పూర్తి చేశామని మోదీ స్పష్టం చేశారు.

# అక్రమ వలసదారుల తరలింపు కొత్తేమీ కాదు

**న్యూఢిల్లీ :** అమెరికా అక్రమ వలసదారులను తిరిగి స్వదేశానికి పంపుతోన్న తరుణంలో.. వారి పట్ల ఆ దేశం వ్యవహరిస్తున్న తీరుపై రాజ్యసభలో ప్రతిపక్షాలు గురువారం తీవ్ర నిరసన వ్యక్తం చేశాయి. ఈ నేపథ్యంలో కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ రాజ్యసభలో స్పందించారు. అక్రమ వలసదారులను స్వదేశానికి పంపడం నేడు కొత్తేమి కాదన్నారు. ఇది ఆ దేశ ప్రామాణిక విధానమని ఆయన తెలిపారు. విమానంలో వారిని తిరిగి తీసుకు వస్తున్న తరుణంలో వారి పట్ల అమర్యాదగా ప్రవర్తించడం మాత్రం సరికాదని మంత్రి జైశంకర్ అభిప్రాయపడ్డారు. విదేశాలల్లో చట్టవిరుద్ధంగా నివసిస్తున్నట్లు తేలితే తమ పౌరులను తిరిగి తీసుకు రావడం అన్ని దేశాల ప్రాథమిక బాధ్యత అని మంత్రి జైశంకర్ స్పష్టం చేశారు. అయితే ఇలా దేశం నుంచి వెనక్కి పంపుతోన్న వారి పట్ల అమర్యాదగా ప్రవర్తించకుండా ఉండాలని.. అమెరికా అధికారులతో తాము సంప్రదింపులు జరుపుతోన్నట్లు ఆయన తెలిపారు. ఇక బహిష్కరణకు గురైన వారు అందించిన సమాచారం ఆధారంగా.. ఏజెంట్లు.. ఏజెన్సీలపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఈ అంశంపై అమెరికా ప్రభుత్వంతో చర్చిస్తున్నామన్నారు. ఇదే సమయంలో.. చట్టబద్ధమైన ప్రయాణికులకు వీసాలను సులభతరం చేయడంతోపాటు .. అక్రమ వలసదారులపై కఠినమైన చర్యలు తీసుకోవడం ఉండాలన్నారు. అయితే మహిళలు, చిన్న పిల్లలతో ఈ విధంగా వ్యవహరించడం లేదని తమకు సమాచారం అందిందని తెలిపారు.



మరోవైపు లోక్‌సభలో.. యూఎస్‌లో అక్రమంగా నివసిస్తున్న వారిని తిరిగి స్వదేశానికి పంపడంపై కాంగ్రెస్ ఎంపీలు మాణికం ఠాగూర్, గౌరవ్ గోగొయ్‌లతోపాటు కేసీ వేణుగోపాల్ ఇచ్చిన వాయిదా తీర్మానానికి సంబంధించి నోటీసులు అందజేశారు. అమృత్‌సర్‌లో బుధవారం సీ 17 యుద్ధ విమానంలో 104 మంది భారతీయ అక్రమ వలసదారులు యూఎస్ నుంచి తిరిగి వచ్చిన సంగతి తెలిసిందే. ఇంకోవైపు యూఎస్ నుంచి స్వదేశానికి తిరిగి వచ్చిన వలసదారుల చేతులకు సంకెళ్లు వేశారంటూ విమర్శలు వెల్లువెత్తాయి. దీనిపై ప్రతిపక్షాలు సైతం మండిపడుతోన్నాయి.

**బహిష్కరణపై ప్రభుత్వం మౌనం..**
**మండిపడుతోన్న ప్రతిపక్షాలు..**

అమెరికా నుంచి బహిష్కరణకు గురైన భారతీయుల పట్ల ప్రభుత్వం వ్యవహరించిన తీరును ప్రతిపక్ష పార్టీలకు చెందిన పలువురు ఎంపీలు విమర్శించారు. అక్రమ వలసదారుల పట్ల వ్యవహరించిన తీరు పట్ల ఈ సందర్భంగా వారు ప్రశ్నించారు. ఈ ప్రయాణంలో తమ చేతులకు సంకెళ్లు వేశారని.. అమృత్‌సర్ విమానాశ్రయానికి చేరుకున్న అనంతరం తమ చేతులకు ఉన్న సంకెళ్లు విప్పారంటూ అక్రమ వలసదారులు పేర్కొన్నారు. అదీకాక ఈ వ్యవహారంపై కాంగ్రెస్ పార్టీ ఎంపీలు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఎస్పీ అధినేత అఖిలేష్ యాదవ్‌తోపాటు ఇతర ప్రతిపక్ష ఎంపీలు అమెరికా అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకు నిరసనగా.. పార్లమెంట్‌లో ప్రదర్శన నిర్వహించారు. అలాగే మరికొంత మంది నాయకులు అయితే చేతులకు సంకెళ్లు ధరించారు.

# 4 నెలలు.. 3 హామీలు

-మొదటిపేజీ తరువాయి

ఆ బాధ్యతలు అప్పగించారని, డీఆర్వోలపై పనిఒత్తిడి కారణంగా రెవెన్యూ ఫైళ్లు భారీగా పేరుకుపోతున్నాయని అభిప్రాయపడ్డారు. గతంలో మాదిరి ఆర్డీవోకే అప్పీల్ చేసుకునే అధికారాన్ని కట్టబెట్టాలని నిర్ణయించారు.



**జీఎస్‌డీపీ పర్యవేక్షణకు ప్రత్యేక బృందం**

రాష్ట్రం ప్రస్తుతమున్న పరిస్థితుల నుంచి గట్టెక్కాలంటే స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి(జీఎసడీపీ) పెంచుకోవడం ఒక్కటే మార్గమని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఈ దిశగా అడుగులు వేసేందుకు నియోజకవర్గ స్థాయిలో ఉన్న అన్ని సచివాలయాల నుంచి అత్యుత్తమమైన ఐదుగురు ఉద్యోగులను ఎంపిక చేసి వారితో పాటు ఒక ఆర్థిక, సామాజిక వృత్తినిపుణుడిని, ప్రభుత్వ అధికారిని ఒక బృందంగా ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. నియోజకవర్గ స్థాయిలో జీఎసడీపీ పెంపుదలపై నిరంతరాయంగా పర్యవేక్షణ చేయాలన్నారు. నియోజకవర్గంలోని కుటుంబాల నుంచి వనరుల వరకు అన్నింటినీ నిరంతరాయంగా పర్యవేక్షిస్తూ జీఎసడీపీ పెరుగుదలకు ఏం చర్యలు తీసుకోవాలో ఈ బృందం అధ్యయనం చేసి స్థానిక ఎమ్మెల్యేకు, ప్రభుత్వానికి నివేదిక ఇస్తుందని సీఎం తెలిపారు. ద్రవ్యోల్బణాన్ని అదుపులో ఉంచేందుకు ప్రతినెలా సమావేశాలు పెట్టుకుని పర్యవేక్షించాలని ఆర్థిక మంత్రి కేశవ్‌కు సూచించారు.

**వాట్సాప్ గవర్నెన్స్‌కు స్పందన భేష్**

రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన వాట్సాప్ గవర్నెన్స్‌పై కేబినెట్‌లో చర్చ జరిగింది. దీనికి మంచి స్పందన వస్తోందని, దీన్ని జనంలోకి మరింతగా తీసుకెళితే ప్రజలకు కార్యాలయాల చుట్టూ తిరిగే బాధ తగ్గడంతోపాటు ఇటు అధికారుల పని సులభతరం అవుతుందని సీఎం అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ పనితీరు, సంక్షేమ పథకాల అమలుపై నిరంతరం సర్వేలు చేయిస్తున్నామని, అన్ని పథకాల మీద పాజిటివ్ స్పం దన వస్తోందన్నారు. దీనిని ఇంకా పెంచుకోవాల్సిన అవసరం ఉందని మంత్రులకు సీఎం సూచించారు.

**ఆప్కాస్ రద్దుకు సూచన**

ఏపీ కార్పొరేషన్ ఫర్ ఔట్ సోర్స్‌డ్ సర్వీసెస్ (ఆప్కాస)ను రద్దు చేయాలన్న అంశంపై చర్చించారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నియామకానికి వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆప్కాస్ వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని పలువురు మంత్రులు పేర్కొన్నారు. ఏ శాఖకు ఆ శాఖ వారి అవసరాలకు తగ్గట్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను నియమించుకోవడం ద్వారా ఉద్యోగులపై ఆ శాఖ అధికారులకు పట్టు ఉంటుందని, మంచి పనితీరు రాబట్టుకునేందుకు అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఆప్కాస్ రద్దు చేస్తేనే మంచిదని కేబినెట్ అభిప్రాయపడింది.

**నీరు-చెట్టు బిల్లులు చెల్లించాలి**

టీడీపీ హయాంలో 2014-19 మధ్య నీరు-చెట్టు పనులు చేసిన టీడీపీ సానుభూతిపరుల బిల్లులు సుమారు రూ.900 కోట్ల వరకు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని చెల్లించేందుకు ప్రాధాన్యం ఇవ్వాలని కేబినెట్‌లో చర్చ జరిగింది. అప్పులు చేసి పనులు చేసిన టీడీపీ కార్యకర్తలు, నాయకులు, సానుభూతిపరులు బకాయిల కోసం తమ చుట్టూ తిరుగుతున్నారని, వారికి న్యాయం చేయాల్సిన బాధ్యత మనపై ఉందని మంత్రులు వ్యాఖ్యానించారు. ఇన్‌చార్జి మంత్రులు జిల్లాలకు వెళ్లినప్పుడు ఆయా జిల్లాల్లో ఉన్న బకాయిలపై దృష్టి సారించాలని సీఎం సూచించారు. 2019 నాటికి ఉన్న ఇళ్ల బకాయిలు కూడా క్లియర్ చేయాలని నిర్ణయించారు.

**ఉద్యోగాల కల్పనపై దృష్టి**

రెన్యువబుల్ ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీలో చాలా ఎంవోయూలు చేసుకున్నామని, వాటిని గ్రౌండ్ చేయడంపై దృష్టి సారించాలని మంత్రులకు సీఎం సూచించారు. సుమారు రూ.10 లక్షల కోట్ల ఎంవోయూలు జరిగాయని ఇవన్నీ గ్రౌండ్ చేయించగలిగితే సుమారు 7 లక్షల మందికి ఉద్యోగాలు లభిస్తాయన్నారు.

**సౌర విద్యుత్తులో టాప్‌లో నిలవాలి**

సూర్యఘర్, కుసుమ పథకాల అమలుపై దృష్టి సారించాలని నిర్ణయించారు. దేశవ్యాప్తంగా ప్రస్తుతం ఈ పథకాల కింద 7 లక్షల యూనిట్లు గ్రౌండ్ చేశారని, రాష్ట్రంలో ఏడాది కాలంలో 10 లక్షల యూనిట్లు గ్రౌండ్ చేయడం ద్వారా దేశంలోనే రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలపాలని సీఎం కోరారు. సౌర విద్యుత్తు వినియోగం పెరిగితే వినియోగదారులపై విద్యుత్ చార్జీల భారం తగ్గడంతో పాటు ప్రభుత్వంపై విద్యు త్తు కొనుగోలు భారం కూడా తగ్గుతుందన్నారు. వీలైనంత వరకు విద్యుత్తు చార్జీలు తగ్గించడంపైనే అధికారులు దృష్టి పెట్టాలన్నారు. సూర్యఘర్, కుసుమ పథకాల అమలుపై ఇన్‌చార్జి మంత్రులు దృష్టి సారించాలన్నారు.

**ఇసుక, మద్యం సమస్యలపై చర్చించండి**

జిల్లా సమీక్షా సమావేశాలు(డీఆర్సీ) క్రమం తప్పకుండా పెట్టాలని ఇన్‌చార్జి మంత్రులకు సీఎం సూచించారు. డీఆర్సీ సమావేశాలకు వెళ్లినప్పుడు ఇన్‌చార్జి మంత్రులు ఆ జిల్లాలో ఏ మేరకు ప్రభుత్వ భూములు ఉన్నాయన్న అంశంపై దృష్టి పెట్టాలన్నారు. అధికారులతో మాట్లాడి, వాటిలో పరిశ్రమలు పెట్టేందుకు అనువైన భూములు ఉన్నాయా అన్న అంశాన్ని గుర్తించాలని సూచించారు. మద్యం, ఇసుక పాలసీల్లో సమస్యలనూ చర్చించాలని కోరారు. ఇది నిరంతరాయంగా జరగాలన్నారు.

**2028 నాటికి బనకచర్ల**

బనకచర్లపై 3-4 నెలల్లో స్పష్టత తీసుకొచ్చి పనులు ప్రారంభమయ్యేలా చూడాలని సీఎం సూచించారు. 2028 నాటికి ఎట్టి పరిస్థితుల్లో బనకచర్ల ప్రాజెక్టు పూర్తవ్వాల్సిందేనని సీఎం స్పష్టం చేశారు. అమెరికాలో అక్రమంగా ఉంటున్న భారతీయులను వెనక్కి పంపుతున్న అంశంపైనా చర్చ జరిగింది. దీనిపై సీఎం స్పందిస్తూ ట్రంప్ నిర్ణయం వల్ల తెలుగువాళ్లకు పెద్దగా ఇబ్బంది ఉండకపోవచ్చని అభిప్రాయపడ్డారు.

## ఢిల్లీలో మేము ఓడిపోతాం.. గెలుపు ఆపార్టీదే

తేల్చేసిన కాంగ్రెస్ అగ్రనేత

ఎగ్జిట్ పోల్స్‌లో బీజేపీదే గెలుపు అంటూ అన్ని సర్వేలు స్పష్టం చేశాయి.




**న్యూఢిల్లీ :** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు మరికొన్ని గంటల్లో వెలువడనున్నాయి. ఇక ఈ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగియగానే.. ఎగ్జిట్ పోల్స్‌లో బీజేపీదే గెలుపు అంటూ అన్ని సర్వేలు స్పష్టం చేశాయి. అలాంటి వేళ.. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఢిల్లీ మాజీ సీఎం షీలా దీక్షిత్ కుమారుడు సందీప్ దీక్షిత్ గురువారం న్యూఢిల్లీలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఫిబ్రవరి 5వ తేదీన జరిగిన న్యూఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ మళ్లీ అధికారాన్ని చేపడుతోందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఎగ్జిట్ పోల్స్‌లో సర్వేలు బీజేపీ విజయం సాధిస్తుందని చెబుతున్నప్పటికీ.. ఢిల్లీలో మాత్రం ఆప్ చాలా బలంగా ఉందన్నారు. అయితే ఎగ్జిట్ పోల్స్ అంచనాలు ఆప్‌ను తక్కువ అంచనా వేశాయన్నారు. ఈ ఎగ్జిట్ పోల్స్ సర్వేలను విశ్వసించలేమని చెప్పారు. ఢిల్లీ ప్రజలు సైతం ఆమ్ ఆద్మీ పార్టీ ఇచ్చిన హామీల పట్ల ఆసక్తి కనబరిచారని పేర్కొన్నారు. శనివారం ఈ ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయని చెప్పారు. ఇక ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ.. ప్రభావం చూపిందన్నారు. ఈ ఎన్నికల్లో తమ పార్టీ 17 నుంచి శాతం ఓట్లు సాధించ వచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో పార్టీ బాగా పోరాడిందన్నారు. అయితే ఓటర్లు ఏ మేరకు మద్దతు తెలిపారో.. ఈ ఎన్నికల ఫలితాల్లో ప్రతిబింబించాలన్నారు. మరోవైపు కాంగ్రెస్ ఎంపీ ప్రమోద్ తివారీ మాట్లాడుతూ.. ఆప్, బీజేపీపై మండిపడ్డారు. ఈ ఎన్నికల్లో ఈ రెండు పార్టీలు.. ఓటర్లకు నగదు పంచి.. ఎన్నికల విశ్వసనీయతను దారుణంగా దెబ్బతీశాయన్నారు. తాను ఈ ఎగ్జిట్ పోల్స్‌ను విశ్వసించనన్నారు. ప్రజా తీర్పు.. బీజేపీ, ఆప్‌కు వ్యతిరేకంగా రానుందన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తన సత్తా చాటుతోందని ఎంపీ ప్రమోదు తివారీ వెల్లడించారు. మొత్తం 70 స్థానాలున్న ఢిల్లీ అసెంబ్లీకి ఫిబ్రవరి 5వ తేదీన ఎన్నికల పోలింగ్ జరిగింది. ఈ ఎన్నికల ఫలితాలు ఫిబ్రవరి 8వ తేదీన వెలువడనున్నాయి. ఎగ్జిట్ పోల్స్‌లో బీజేపీనే విజయం సాధిస్తుందంటూ దాదాపు అన్ని సర్వేలు స్పష్టం చేశాయి. కానీ కేకే సర్వే మాత్రం ఆప్ ఘన విజయం సాధిస్తుందని ప్రకటించింది. అంతేకాదు.. ఢిల్లీ అసెంబ్లీ నియోజకర్గంలోని మొత్తం 9 జిల్లాల్లో ఆప్‌కి, బీజేపీకి ఎన్ని సీట్లు వస్తాయో సోదాహరణగా ఈ సర్వే వివరించింది. ఇక న్యూఢిల్లీ అసెంబ్లీ స్థానం నుంచి ఆప్ అభ్యర్థిగా ఆ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సందీప్ దీక్షిత్, బీజేపీ అభ్యర్థిగా పర్వేష్ వర్మ బరిలో నిలిచారు.?

## ఫిబ్రవరి 10న పరీక్షా పే చర్చ

**న్యూఢిల్లీ :** విద్యార్థుల్లో పరీక్షల భయం పోగొట్టేందుకు పరీక్షల సీజన్‌లో ప్రధాన మంత్రి మోదీ ఏటా పరీక్షా పే చర్చ కార్యక్రమాన్ని నిర్వహిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది కూడా ఈ కార్యక్రమాన్ని ఫిబ్రవరి 10వ తేదీన ఢిల్లీలోని భారత్ మండపం టౌన్ హాల్‌లో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ సోషల్ మీడియా వేదికగా స్పెషల్ ఇన్విటేషన్ పలికారు. 'పరీక్షల సీజన్ తిరిగి వచ్చేసింది. పరీక్షా పే చర్చ ఈ ఏడాది కూడా మీ ముందుకొస్తుంది. అయితే ఈ సారి పరీక్షా పే చర్చ 2025 కార్యక్రమాన్ని కొత్త ఫార్మాట్‌లో సరికొత్తగా నిర్వహిస్తున్నాం. ప్రధాని మోదీ విద్యార్థులను ఉత్సాహపరిచేందుకు, పరీక్షల ఆందోళన, ఒత్తిడిని అధిగమించడంలో సహాయపడటానికి అనుకూల చిట్కాలతో తిరిగి మీ ముందుకు వస్తున్నారు. పరీక్ష పే చర్య కార్యక్రమానికి విద్యార్థులను, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను స్వాగతిస్తున్నా. రండి.. ప్రధాని మోడీతో కలిసి ఒత్తిడిని తగ్గించుకుందాం. ఈ కార్యక్రమం ఫిబ్రవరి 10న ఉదయం 11 గంటలకు ప్రసారం అవుతుంది' అని తన ఎక్స్ ఖాతాలో వీడియో పోస్టులో మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ అందరికీ ఆహ్వానం పలికారు. కాగా ఈ ఏడాది ప్రధాని మోదీతో పాటు పరీక్ష పే చర్చ 2025 కార్యక్రమానికి బాలీవుడ్ నటీనటులు, ఇతర రంగాల ప్రముఖులు కూడా ఇందులో పాల్గోనున్నట్లు అధికారులు ఇప్పటికే వెల్లడించారు. వీరిలో సద్గురు జగ్గీ వాసుదేవ్, బాలీవుడ్ నటి దీపికా పదుకొణె, 12 ఫెయిల్ నటుడు విక్రాంత్ మస్సే, భూమి పడ్నేకర్, దిగ్గజ బాక్సర్ మేరీ కోమ్, పారా అథ్లెట్ అవని లేఖరా, రచయిత రుజుతా దివేకర్, ఎడెల్‌వీస్ మ్యూచువల్ ఫండ్ సీఈఓ రాధికా గుప్తా, మానసిక నిపుణురాలు సోనాలీ సబర్వాల్, ఫుడ్ ఫార్మర్ రేవంత్ హిమత్‌సింగ్కా, టెక్నికల్ గురూజీ గౌరవ్ చౌధరీ వంటి ఎందరో ప్రముఖులు ఈ కార్యక్రమంలో కనిపించనున్నారు. ఈ పాడ్‌కాస్ట్ ఎపిసోడ్‌లో వీరు తమ అనుభవాలను విద్యార్థులతో పంచుకుని వారిలో స్ఫూర్తి నింపేందుకు వస్తున్నారు.



## కుప్పకూలిన మిరాజ్ యుద్ధ విమానం..
## పైలెట్లకు తీవ్ర గాయాలు..

వైమానిక దళానికి చెందిన మిరాజ్ 2000 యుద్ధ విమానం ఆకస్మాత్తుగా కూలిపోయింది. ఈ ప్రమాదం సమయంలో అందులో పైలెట్ సహా మొత్తం ఇద్దరు వ్యక్తులు ఉన్నారు. మిరాజ్ 2000 సాధారణ శిక్షణ కోసం బయలుదేరినప్పుడు ఈ ప్రమాదం జరిగింది. ఈ క్రమంలో సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, ఆర్మీ బృందాలు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నాయి. సహాయ చర్యలు చేపడుతున్నాయి. అయితే యుద్ధ విమానం కూలిపోవడానికి గల కారణం ఇంకా తెలియాల్సి ఉంది. ఈ ఘటన మధ్యప్రదేశ్‌లోని శివపురి జిల్లాలో చోటుచేసుకుంది.



**ప్రమాదానికి కారణమిదేనా..**

విమానం నేలను ఢీకొట్టడానికి ముందే పైలట్లు బయటకు దూకేశారని అంటున్నారు. వారికి గాయాలు కాగా, ఇద్దరిని ఆసుపత్రికి తరలించారు. సాంకేతిక కారణాల వల్లే విమానం కూలిపోయిందని పలువురు అధికారులు చెబుతున్నారు. ఈ ఘటనపై వైమానిక దళం, జిల్లా పరిపాలన అధికారులు ప్రమాద స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఆ చుట్టుపక్కల ప్రాంతాలను పర్యవేక్షించారు. ఆ ప్రదేశం నుంచి శిథిలాలను తొలగించే పని జరుగుతోంది. ఈ ప్రమాదం తర్వాత వైమానిక దళ అధికారులు మొత్తం ఈ ఘటన గురించి పూర్తి సమాచారాన్ని సేకరిస్తున్నారు. మిరాజ్ 2000 ప్రమాదం వైమానిక దళానికి ఆందోళన కలిగించే విషయమని చెప్పవచ్చు. ఈ ఘటన వెనుక గల కారణాలు తెలియాల్సి ఉంది. ఈ క్రమంలో సైన్యం విచారణకు ఆదేశించింది.

## ఛత్తీస్‌గడ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్..
## నలుగురు మావోలు మృతి

ఛత్తీస్‌గడ్ : వరుస ఎన్‌కౌంటర్లు మావోయిస్టు పార్టీకి కోలుకోలేని ఎదురుదెబ్బ తగులుతోంది. తాజాగా ఛత్తీస్‌గడ్‌లోని నారాయణపూర్ జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. భద్రతా బలగాలకు మావోయిస్టులకు జరిగిన ఎదురుకాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. పలువురు గాయపడినట్లు తెలుస్తోంది.

మా బలం - సామాన్యుడి బలం
RNI No : APTEL/2020/13906
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# పనితీరు.. మంత్రులకు ర్యాంకులు



**అమరావతి :** మొదటి ఆరు నెలలు ఫర్వాలేదు.. ఇక ఊరుకోనని మంత్రులకు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. కేబినెట్ భేటీ అనంతరం మంత్రులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఫైల్స్ క్లియరెన్స్‌లో మంత్రుల పనితీరును సీఎం చంద్రబాబు వివరించారు. తాను 6వ స్థానంలో ఉన్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ఫైల్స్ వేగంగా క్లియర్ చేయాలని మంత్రులకు సీఎం సూచించారు. అయితే ఫైల్స్ క్లియరెన్స్‌లో తొలి స్థానంలో ఎన్ఎండీ ఫరూఖ్ ఉంటే.. చివరి స్థానంలో వాసంశెట్టి సుభాష్ ఉన్నారన్నారు.

ఇక మంత్రులు వరుసగా.. కందుల దుర్గేష్ (2), కొండపల్లి శ్రీనివాస్ (3), నాదెండ్ల మనోహర్ (4), డోలా బాల వీరాంజనేయులు (5), సీఎం చంద్రబాబు (6), సత్యకుమార్ (7), లోకేష్ (8), బీసీ జనార్ధన్ రెడ్డి (9), పవన్ కల్యాణ్ (10), సవిత (11), కొల్లు రవీంద్ర (12), గొట్టిపాటి రవికుమార్ (13), నారాయణ (14), టీజీ భరత్ (15), ఆనం రాంనారాయణరెడ్డి (16), అచ్చెన్నాయుడు (17), రాంప్రసాద్ రెడ్డి (18), గుమ్మడి సంధ్యారాణి (19), వంగలపూడి అనిత (20), అనగాని సత్యప్రసాద్ (21), నిమ్మల రామానాయుడు (22), కొలుసు పార్థసారధి (23), పయ్యావుల కేశవ్ (24), చివరి 25వ స్థానంలో వాసంశెట్టి సుభాష్ ఉన్నట్లు సీఎం చంద్రబాబు వివరించారు.

తక్కువ ఫైల్స్ ఉండే వాళ్లు కూడా క్లియరెన్స్‌లో వెనుకబడి ఉంటే ఎలా? అంటూ వెనుకబడిన మంత్రులను ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. మధ్యాహ్న భోజన పథకానికి న్యాణ్యమైన బియ్యం ఇవ్వాలని మంత్రులను ఆదేశించారు. రెవెన్యూ, పోలీస్ శాఖపై ఫిర్యాదులు వస్తున్నాయి.. వాటిని తగ్గించాల్సి ఉందన్నారు. రెవెన్యూపై ఫిర్యాదులను త్వరలో తగ్గిస్తామని ఈ సందర్భంగా ఆ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ పేర్కొన్నారు. ఇన్‌చార్జ్ మంత్రులు ఇసుక, మద్యంలో ఫిర్యాదులపై వెంటనే సమీక్షించాలన్నారు. బనకచర్ల ప్రాజెక్ట్‌పై వెంటనే నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. రెండు, మూడు నెలల్లో విధివిధానాలు ఖరారు చేయాలని ఆదేశించారు.

2028 లోపు బనకచర్ల ప్రాజెక్ట్ పూర్తి చేయాలన్నారు. అలాగే ఇన్‌చార్జ్ మంత్రులు సూర్యఘర్‌పై దృష్టి పెట్టాల్సి ఉందన్నారు. అందులోభాగంగా 10 లక్షల కనెక్షన్లు లక్ష్యంగా పెట్టుకోవాల్సి ఉందని చెప్పారు. హైదరాబాద్‌లో మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల సంస్థలా.. రాష్ట్రంలో ఓ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ ఏర్పాటు చేసుకోవాల్సి ఉందన్నారు. అందుకోసం మంత్రులు లోకేష్, పయ్యావుల, నారాయణతో కమిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అనంతపురంలో కస్టమ్స్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ పరిశీలించాలని మంత్రులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. అయితే ఫైల్స్ క్లియరెన్స్‌లో దేశంలోనే రాష్ట్రం మూడో స్థానంలో ఉన్నామన్నారు. శాఖలపరంగా ఇకపై మంత్రులు పని తీరు పెంచాల్సి ఉందన్నారు. కేంద్ర బడ్జెట్ వచ్చింది.. మార్చిలో మన బడ్జెట్ వస్తుందని తెలిపారు. ఢిల్లీలోని వివిధ శాఖల్లో మిగిలి పోయిన బడ్జెట్‌ను మనం తెచ్చుకోవాల్సి ఉందన్నారు. జీఎస్‌డీపీపై దృష్టి కేంద్రీకరించేందుకు సచివాలయం సిబ్బందిలో.. మండలానికి ఒకరు చొప్పున పెట్టుకోవాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. మరోవైపు వాట్సాప్ గవర్నెన్స్‌కు ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. డీఎస్సీ స్కూల్ ప్రారంభం కాక ముందే తల్లికి వందనం ఇస్తాని తెలిపారు. అలాగే ద్రవ్యోల్బణంపై రెగ్యులర్‌గా మానిటరింగ్ జరిగాల్సి ఉందన్నారు. అయితే దావోస్‌లో మంచి ఫీడ్‌బ్యాక్ వచ్చిందని చెప్పారు. అయితే అమెరికా నుంచి మన వారిని వెనక్కి పంపుతున్నారంటూ ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు మంత్రులు తెలిపారు. తెలుగు వాళ్లకు పెద్దగా ఇబ్బంది ఉండక పోవచ్చున్నారు. ఏపీసీవోఎస్ ద్వారా కాకుండా ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని.. శాఖల వారీగా చేసుకోమని.. అలాగే ఏజెన్సీలో ద్వారా చేసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

# ఏపీలో ప్రశ్నించే స్వరాలు పెరిగాయి

-మొదటిపేజీ తరువాయి

ఎన్నో సాధించుకుంది చంద్రబాబు విధ్వంసాలు అన్నీ విన్నీ కావు మా హయాంలో తాడిపత్రిలో ఎన్నికల పారదర్శకంగా జరిపాం హ్యాట్సాఫ్ జగన్ అని అక్కడి టీడీపీ ఇంఛార్జి చెప్పారు నాలాగా చంద్రబాబు ఎందుకు బటన్ నొక్కలేకపోతున్నారు? రాజకీయాల్లో క్రెడిబిలిటీ ఉండాలి ఫలానా వాళ్లు మా నాయకులని కాలర్ ఎగరేసుకునేలా ఉండాలి అసెంబ్లీ ఎన్నికల సమయంలో చంద్రబాబును నమ్మొద్దని ప్రజలకు ఎంతగానో విజ్ఞప్తి చేశానని, చంద్రబాబును నమ్మడమంటే పులి నోట్లో తలపెట్టడమేనని చెప్పినట్లు వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ పేర్కొన్నారు. చంద్రబాబును నమ్మడమంటే చంద్రముఖిని నిద్రలేపడమేనని చెప్పినట్లు గుర్తుచేశారు. గురువారం ఉదయం జగన్ మీడియా ముందుకు వచ్చారు. తాడేపల్లిలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఐదేళ్ల పాలనలో ఒక్క సంవత్సరం జరిగిన ఒడిదుడుకులను తీసుకుని ప్రజల్లో తప్పుడు ప్రచారం చేశారని చంద్రబాబుపై విరుచుకుపడ్డారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన ఈ తొమ్మిది నెలలలోనే ఏపీలో ఆర్థిక విధ్వంసం జరిగిందని ఆరోపించారు. అప్పులు చేయడంలో చంద్రబాబు సర్కారు అన్ని రికార్డులను బద్దలు కొట్టిందని విమర్శించారు. ఈ తొమ్మిది నెలల కాలానికి బడ్జెటరీ అకౌంట్ అప్పులే రూ.80 వేల కోట్లని జగన్ వివరించారు. అమరావతి పేరుతో రూ.52 వేల కోట్లు, మార్క్‌ఫెడ్, సివిల్ సప్లయి ద్వారా రూ.8 వేల కోట్లు, ఏపీఎండీసీ ద్వారా రూ. 5 వేల కోట్లు.. మొత్తంగా రూ. 1.45 లక్షల కోట్లు అప్పులు చేశారని మండిపడ్డారు. మరి ఇన్ని అప్పులు చేసిన ప్రభుత్వం ఎన్ని బటన్ లు నొక్కిందని, ఎంతమంది పేదలకు డబ్బు పంచిందని జగన్ నిలదీశారు.



**వైసీపీ ప్రభుత్వ పథకాలకు బ్రేక్**

తమ సర్కారు ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన మత్స్యకార భరోసా, కాపు నేస్తం, ఈబీసీ నేస్తం, జగనన్న చేదోడు, లా నేస్తం, రైతు భరోసా, వసతి దీవెన తదితర పథకాలకు కూటమి సర్కారు మంగళం పాడిందని జగన్ ఆరోపించారు. ఆ పథకాలను నిలిపివేసిందని విమర్శించారు. ఈ ప్రభుత్వం వచ్చాక వలంటీర్లను ఎలా మోసం చేసిందో చూశామని, కొత్తగా ఉద్యోగాలు కల్పించలేదని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2.6 లక్షల మంది వలంటీర్లతోపాటు బెవరేజెస్ లోని 18 వేల మంది ఉద్యోగులను ప్రభుత్వం తొలగించిందని చెప్పారు. పీఆర్సీ చైర్మన్ తో బలవంతంగా రాజీనామా చేయించిన చంద్రబాబు సర్కారు.. ఐఆర్ పేరుతో ఉద్యోగులను మోసం చేసిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఇంకా మూడు డీఏలు పెండింగ్ లోనే ఉన్నాయని ఆరోపించారు. ఒకటో తారీఖున జీతాలు ఇస్తున్నామని ప్రభుత్వం అబద్ధాలు చెబుతోందన్నారు. ఆర్థిక విధ్వంసం అంటే ఇదేనని జగన్ చెప్పారు. చంద్రబాబు చెప్పిన అబద్ధాలను, చేసిన మోసాలను ప్రజలకు వివరిస్తామని జగన్ తెలిపారు.

**విజయసాయిరెడ్డికైనా, మరెవరికైనా...**
**విశ్వసనీయత ముఖ్యం: జగన్**

వైసీపీకి, రాజ్యసభ సభ్యత్వానికి విజయసాయిరెడ్డి రాజీనామా చేయడం రెండు తెలుగు రాష్ట్రాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ అంశంపై సీఎం జగన్ ఈరోజు స్పందిస్తూ... బయటకు వెళ్లే ప్రతి రాజ్యసభ సభ్యుడికి విశ్వసనీయత ఉండాలని జగన్ అన్నారు. ప్రలోభాలకు లొంగో, భయపడో లేదా రాజీపడో వెళ్లిపోతే ఎలాగని ప్రశ్నించారు. రాజకీయాల్లో కష్టాలు ఉంటాయని... ఐదేళ్లు కష్టపడితే మన సమయం వస్తుందని అన్నారు. విజయసాయిరెడ్డికైనా, మరెవరికైనా విశ్వసనీయత ముఖ్యమని చెప్పారు. అసెంబ్లీ సమావేశాలను తాము బహిష్కరించలేదని జగన్ అన్నారు. శాసనసభ సమావేశాలకు హాజరయ్యే విషయంలో కోర్టుకు కూడా వెళ్లామని తెలిపారు. అసెంబ్లీ సమావేశాలకు గైర్హాజరుపై వాళ్లు ఏం చేసుకున్నా వాళ్ల ఇష్టమని అన్నారు. ఎదురెదురుగా ఉండి కొట్టుకోవడం ఎందుకని అన్నారు. తనకు ప్రతిపక్ష నేత హోదా ఇవ్వకపోవడంపై కోర్టుకు అసెంబ్లీ స్పీకర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. లిక్కర్ వ్యవహారంతో మిథున్ రెడ్డికి ఏం సంబంధం? అని జగన్ ప్రశ్నించారు. మిథున్ తండ్రి పెద్దిరెడ్డి ఏ శాఖకు మంత్రి? ఆయనకు లిక్కర్ కు ఏం సంబంధమని అడిగారు. ఎవరినో ఒకరిని ఇరికించడం, కేసు పెట్టడం వాళ్లకు అలవాటేనని విమర్శించారు.

## ఇక తెలుగులో జీవోలు




**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ప్రభుత్వ ఉత్తర్వులను (జీవోలు) ఇంగ్లీష్‌తో పాటు తెలుగులోనూ జారీ చేయాలని నిర్ణయించింది. సాధారణ పరిపాలన శాఖ అన్ని శాఖలకు ఈ మేరకు ఆదేశాలు ఇచ్చింది. ముందుగా ఇంగ్లీష్‌లో ఉత్తర్వులు జారీ చేసి, వాటిని వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని, అనంతరం రెండు రోజుల్లోగా అవే ఉత్తర్వులను తెలుగులోనూ జారీ చేయాలని సూచించింది. అనువాద ప్రక్రియ కోసం డైరెక్టర్ ఆఫ్ ట్రాన్స్‌లేషన్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు.తెలుగు భాష ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని, 98% మంది తెలుగు మాట్లాడే రాష్ట్రంలో ప్రభుత్వ ఉత్తర్వులు సులభంగా అందుబాటులోకి రావాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్‌లో ఇది భాషా సమగ్రతకు తోడ్పడుతుందని ప్రభుత్వం పేర్కొంది. ఇటీవల విజయవాడలో నిర్వహించిన ప్రపంచ తెలుగు రచయితల మహాసభలో కూడా పాలనా వ్యవహారాలు తెలుగులో జారీ చేయడం అవసరమని తీర్మానించారు. తాజాగా తీసుకున్న నిర్ణయం తెలుగు కవులు, రచయితల నుండి ప్రశంసలు పొందుతోంది. తాజాగా ఒక ఖైదీ పెరోల్‌కు సంబంధించిన ఉత్తర్వులను తెలుగులో విడుదల చేసింది ఏపీ హోం శాఖ. ఈ నిర్ణయాన్ని అమలు చేసే మొదటి చర్యగా, హోం శాఖ తాజాగా ఒక ఖైదీ పెరోల్‌కు సంబంధించిన ఉత్తర్వులను తెలుగులో విడుదల చేసింది. ఇది ప్రజలకు ప్రభుత్వ నిర్ణయాలను మరింత అవగాహన కలిగించే దిశగా తొలి అడుగు అని పేర్కొంది. ప్రభుత్వ జీవోలు తెలుగులో విడుదల కావడంతో, ప్రజలు వాటిని సులభంగా అర్థం చేసుకునే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. ఈ విధంగా, ప్రభుత్వ ఉత్తర్వులను ఇంగ్లీష్‌తో పాటు తెలుగులోనూ జారీ చేయడం ద్వారా ప్రజలకు అవగాహన పెరగడమే కాకుండా, భాషా సమగ్రతకు కూడా తోడ్పడుతుందంటున్నారు భాషా అభిమానులు.

## ఎమ్మెల్యే వర్సెస్ ఎంపీ




**కడప :** కడప జిల్లాలో బీజేపీ ఉనికి నామమాత్రంగా ఉంటుంది. అయినా కూటమి లెక్కలు కలిసి వచ్చి ఆ జిల్లాకు చెందిన ఇద్దరు కీలక నేతలు బీజేపీ ప్రజాప్రతినిధులుగా గెలిచారు. సీనియర్లు అయిన ఆ ఎమ్మెల్యే, ఎంపీలు ఒకే అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన వారైనప్పటికీ వారి మధ్య సఖ్యత లేకుండా పోయింది.. నువ్వా నేనా అన్నట్లు కత్తులు దూసుకుంటూ ఆధిపత్యపోరు కొనసాగిస్తున్నారు. ఎక్కడో గెలిచిన ఎంపీ జిల్లాకు వచ్చి ఎమ్మెల్యే వర్గంపై పెత్తనం చేస్తుండటం చర్చనీయాంశంగా మారింది. ఇంతకీ ఎవరా నాయకులు? ఆ నియోజకవర్గంలో అసలేం జరుగుతుంది? కమలం పార్టీలో అంతలావు కీచులాటలకు కారణమేంటి?కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గంలో పాలిటిక్స్ ఎప్పుడు హాట్ హాట్‌గానే ఉంటాయి. ఏదో ఒక సంచలనానికి కారణమవుతుంటాయి. ఇప్పుడు ఇక్కడ ఒకే పార్టీకి చెందిన ఇద్దరు నేతలు ఢీ అంటే ఢీ అంటుండటం నియోజకవర్గంలో కాక రేపుతోంది. జమ్మలమడుగు బీజేపీ ఎమ్మెల్యే అయిన దేవగుడి ఆదినారాయణరెడ్డిది ఒకప్పుడు ఫ్యాక్షన్ బ్యాక్ గ్రౌండ్ ఉన్న ఫ్యామిలీ. ఉత్తరాంధ్రలోని అనకాపల్లి ఎంపీగా బీజేపీ నుంచి గెలిచిన సీఎం రమేష్ కాంట్రాక్టర్ అయిన బిగ్‌షాట్. ఇప్పుడు ఆదినారాయణ రెడ్డి, సీఎం రమేష్‌లు మధ్య విభేదాలు నియోజకవర్గ రాజకీయాల్లో హీట్ పెంచేస్తున్నాయి. ఈ ఇద్దరు కమలం పార్టీ నుండి తొలిసారి పోటీ చేసి గెలిచిన వారే. వారిద్దరి స్వగ్రామాలు జమ్మలమడుగు నియోజకవర్గంలోనే ఉండటం విశేషం.దేవగుడి ఆదినారాయణ రెడ్డి స్వగ్రామం జమ్మలమడుగు.. సీఎం రమేష్ నాయుడు స్వగ్రామం ఎర్రగుంట్ల దగ్గర పొట్లదుర్తి. పొత్తులో భాగంగా అనకాపల్లి ఎంపీ బీజేపీ టికెట్ దక్కించుకున్న సీఎం రమేష్ అనకాపల్లికి వెళ్లి తక్కువ కాలంలోనే అక్కడ చక్రం తిప్పి విజయం సాధించారు. అనకాపల్లి ఎంపీగా ఉన్న సీఎం రమేశ్ జమ్మలమడుగు నియోజకవర్గంలోని విషయాలపై ఫోకస్ పెట్టడం హాట్ టాపిక్ అయి కూర్చుంది. ఆయన దూకుడుతో సొంత పార్టీ ఎమ్మెల్యే అయిన ఆదినారాయణరెడ్డి అసంతృప్తిగా ఉన్నారట.

## బీసీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తు గడువు పెంపు

-మొదటిపేజీ తరువాయి

రుణాలు-సద్వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, వెనుకబడిన తరగతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని స్వయం ఉపాధి పథకాల కోసం రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరం మరో 2 నెలల్లో ముగినుందని, తక్షణమే అర్హులను గుర్తించే ప్రక్రియ చేపట్టాలని స్పష్టంచేశారు. లబ్ధిదారుల ఎంపికలో అర్హులకు మాత్రమే ప్రాధాన్యమివ్వాలన్నారు. ప్రభుత్వం అందజేసే ఆర్థిక చేయూతను వినియోగించుకునేలా లబ్ధిదారుల్లో చైతన్యం కలిగించి, తక్షణమే యూనిట్లు గ్రౌండింగయ్యేలా చూడాలన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో కార్పొరేషన్లకు విధులతో పాటు నిధులు కూడా కేటాయించామన్నారు.

**12 వరకూ దరఖాస్తుల గడువు పెంపు**

లబ్ధిదారుల నుంచి వస్తున్న వినతులను దృష్టిలో పెట్టుకుని బీసీ కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి కల్పనకు స్వీకరిస్తున్న దరఖాస్తుల గడువును ఈ నెల 12 తేదీ వరకూ పొడిగిస్తున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. ఇదే విషయమై జిల్లాల్లో లబ్ధిదారులకు సమాచారమందించాలని సూచించారు. కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల జారీలో ఆలస్యం చోటుచేసుకోకుండా తహసీల్దార్లతో సమన్వయం చేసుకోవాలన్నారు. రాబోయే బడ్జెట్ లో బీసీ కార్పొరేషన్ల మరింత నిధులు కేటాయించేలా కృషి చేస్తామన్నారు. కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు వ్యక్తం చేసిన సమస్యలను సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్ల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి సవిత హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి సవితను కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు వీరంకి గురుమూర్తి, డూండీ రాకేశ్, నందం అబద్ధయ్య, సదాశివం, దేవేంద్రప్ప, కృష్ణంనాయుడు, చిలకలపూడి పాపారావు, సావిత్రి, పీవీజీ కుమార్, మల్ల సురేంద్ర, కప్పట్రాల సుశీలమ్మ, పాలవలస యశస్వివి, నరిసింహ యాదవ్ సహా పలువురు డైరెక్టర్లు పాల్గొన్నారు.

## ఎవరినీ ఉపేక్షించను

-మొదటిపేజీ తరువాయి

ఉన్నారు. “శాఖలపరంగా ఇక మీరు పెర్ఫార్మెన్స్ పెంచాలి. అందరు గేర్ అప్ కావాలి. కేంద్ర బడ్జెట్ వచ్చింది.. మార్చ్‌లో మన బడ్జెట్ వస్తుంది. ఢిల్లీలో వివిధ శాఖల్లో మిగిలిపోయిన బడ్జెట్ ఉంటుంది.. ఆ నిధులను మనం తెచ్చుకోవాలి” అని సూచించారు.

**ప్రజల నుంచి మంచి స్పందన...**

సచివాలయం సిబ్బందిలో ఐదుగురికి ఎంపిక చేసి ఒక్కో మండలానికి ఒక్కొక్కరిని పెట్టుకోవాలని.. వీళ్ళకు ఒక ప్రొఫెషనల్ ఉంటారని.. వీళ్ళకు ఒక స్పెషల్ ఆఫీసర్ ఉంటారని తెలిపారు. వీళ్లు జీఎస్‌డీపీపై దృష్టి కేంద్రీకరిస్తారని తెలిపారు. వాట్స్ ఆప్ గవరెన్స్‌కు మంచి స్పందన వస్తుందని అన్నారు. రెగ్యులర్‌గా సర్వేలు చేయిస్తున్నానని.. అన్ని పథకాలపై ప్రజల నుంచి ప్రభుత్వానికి మంచి పాజిటివ్ రెస్పాన్స్ వస్తుందన్నారు. దీనిని ఇంకా మరింత పెంచుకోవాలని చెప్పారు. ఈ ఏడాది విద్యాసంవత్సరం ప్రారంభంకాక ముందే తల్లికి వందనం నిధులు వేస్తామని.. అలాగే డీఎస్సీ నియామకాలను కూడా పూర్తి చేస్తామని చెప్పారు. ద్రవ్యోల్బణంపై ఆర్థికశాఖ మంత్రి ఆధ్వర్యంలో ఉన్న కమిటీ రెగ్యులర్‌గా మానిటరింగ్ జరిగాలన్నారు. దావోస్‌లో గ్రీన్ ఎనర్జీ, హైడ్రోజన్ ఎనర్జీతో పాటు వివిధ అంశాలపై మంచి ఫీడ్ బాక్ వచ్చింది.. మన బ్రాండ్ ఇమేజ్ బాగుందని మంత్రులకు సీఎం చెప్పారు.

## డబుల్ వర్క్ చేయాల్సి వస్తోంది..

-మొదటిపేజీ తరువాయి

పూర్తి చేస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని కరువు రహితంగా మార్చే శక్తి ఇరిగేషన్ శాఖకే ఉందని పేర్కొన్నారు.

## జగన్‌కు మతి భ్రమించింది

-మొదటిపేజీ తరువాయి

చేశారు. జగన్ కు మతి భ్రమించిందని అన్నారు. కేడర్ లో నమ్మకం నింపడానికి, మనసుకు సర్ది చెప్పుకోవడానికి జగన్ ప్రయాస పడుతున్నారని కేశవ్ అన్నారు. అసెంబ్లీని ఎదుర్కొనే ధైర్యం లేకే ఇలా మాట్లాడుతున్నారని విమర్శించారు. జగన్ కలలు కల్లలుగానే మిగిలిపోతాయని చెప్పారు.

## ఇప్పటి వరకు ఒక లెక్క.. ఇప్పటి నుండి మరో లెక్క..

**విజయవాడ :** ఇప్పటి వరకు ఒక లెక్క.. ఇప్పటి నుండి మరో లెక్క.. నాలో కూడ మార్పు వచ్చింది. నేనేంటో చూపిస్తా.. జగన్ 2.నీ ను చూడబోతున్నారంటూ మాజీ సీఎం జగన్ సంచలన కామెంట్స్ చేశారు.ప్రజల కోసం పని చేస్తే ఎలా ఉంటుందో చూపించామని, ఇప్పుడు కార్యకర్తల కోసం పని చేస్తే ఎలా ఉంటుందో చూపిస్తానని అన్నారు వైసీపీ అధినేత జగన్ అన్నారు. బెజవాడ వైసీపీ కార్పొరేటర్లతో సమావేశమైన జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. తాను ఎన్నికల సందర్భంగా చెప్పినట్టుగానే పథకాలు అమలు చేయలేక చంద్రబాబు చేతులు ఎత్తేస్తున్నారని ఎద్దేవా చేశారు.లండన్ నుంచి వచ్చిన తర్వాత తొలిసారిగా తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో నేతలను ఉద్దేశించి జగన్ మాట్లాడారు. ఈ సమావేశంలోనే ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. కార్యకర్తల కోసం ఇకపై గట్టిగా పని చేస్తాను అని చెబుతూనే తప్పుడు కేసులు పెట్టిన వారిపై ప్రైవేటు కేసులు పెడతానంటూ వార్నింగ్ ఇచ్చారు. తాము అధికారంలో ఉన్నప్పుడు పాలనపై ఫోకస్ పెట్టి కార్యకర్తలను విస్మరించిన వాట వాస్తవమేనని ఇకపై అలా జరగదని హామీ ఇచ్చారు. ఇప్పుడు చంద్రబాబు పెట్టిన కష్టాలు, బాధలు చూస్తున్నామని కచ్చితంగా అన్నింటికీ బదులు తీర్చుకుంటామని అన్నారు. అధికార పార్టీ నాయకులు దొంగ కేసులు పెడుతున్నారని, బెదిరిస్తున్నారని అయినా ఎవరూ భయపడొద్దని భరోసా ఇచ్చారు. ఈసారి కచ్చితంగా అధికారంలోకి వస్తామని జగన్ ధీమా వ్యక్తం చేశారు. ఈసారి అధికారంలోకి వచ్చిన తర్వాత 30 ఏళ్లు పరిపాలిస్తామన్నారు. విలువలు విశ్వసనీయతతో రాజకీయాలు చేస్తున్నామని వాటిని ప్రజలు గుర్తిస్తున్నారని 9 నెలలు అయిన చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయలేదని గుర్తు చేశారు. ఇలా జరుగుతుందని ఎన్నికల ప్రచారంలోనే చెప్పానని గుర్తు చేసారు జగన్. ఇప్పుడు అన్నీ ప్రజలకు గుర్తుకు వస్తున్నాయని ఈసారి ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైసీపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అభిప్రాయపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యం ఏరులై పారుతోందని ఊరికో బెల్టుషాపు నడుస్తోందని వాటినే ఎమ్మెల్యేలు నడిపిస్తున్నారని ఆరోపించారు జగన్. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఏ పని కావాలన్నా ఎమ్మెల్యేల నుంచి చంద్రబాబు వరకు ముడుపు చెల్లించుకోవాల్సి ఉంటుందని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కష్టాలు ఉంటాయని కేసులు పెడతారని వాటిని చూసి భయపడిపోవద్దని అన్నారు జగన్. అలాగని వ్యక్తిత్వాన్ని కోల్పోవద్దని సూచించారు. అందుకు తానే ఉదాహరణ అని అన్నారు జగన్. టీడీపీ కాంగ్రెస్ కలిసి తనపై అక్రమ కేసులు పెట్టి 16 నెలలు జైల్లో కూడా ఉంచారని తర్వాత ఏం జరిగిందో అందరికి తెలుసని అన్నారు. ప్రజలు అండగా ఉన్నారని తెలిపారు. లోకల్ సంస్థల ఎన్నికల్లో ఎవరూ సాధించలేని విజయాలను వైసీపీ సొంతు చేసుకుందని వారిలో కొందర్ని కూటమి ప్రభుత్వం ప్రలోభాలు పెట్టి లాక్కుంటుందని అన్నారు జగన్. కొందరు మాత్రం వైసీపీకి మద్దతుగా నిలబడ్డారని గుర్తు చేశారు. అలా నిలబడిన వారిని చూసి గర్వపడుతున్నాను అన్నారు. ఇదంతా ప్రజల సహకారంతోనే సాధించామని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేశారమన్నారు. ఎప్పుడు ఏ పథకం ఇస్తామో చెప్పి మరీ అమలు చేశామన్నారు. కరోనా లాంటి పరిస్థితుల్లో కూడా సాకులు చెప్పకుండా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామన్నారు జగన్. అందుకే వైసీపీ నేతలు, కార్యకర్తలు సగర్వంగా ప్రజల మధ్యకు వెళ్లగలుగుతున్నారని జగన్ అన్నారు. అన్ని కష్టాల్లో ప్రజలకు అండగా ఉండటంతో కాలర్ ఎగరేసుకొని తిరగుతున్నామని చెప్పుకొచ్చారు. గెలిచిన 9 నెలలే అవుతున్నా ప్రజల మధ్యకు వెళ్లలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజలకు ఇవ్వాల్సిన పథకాలు గురించి అడుగుతున్నారని తెలిపారు. ప్రజలు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక పోలీసు రాజ్యం నడుపుతున్నారని ఆరోపించారు జగన్. చంద్రబాబు నైజం ప్రజలకు పూర్తిగా అర్థమవుతుందని అందుకే వచ్చే ఎన్నికల నాటికి ఊహించని మెజార్టీతో వైసీపీ అధికారంలోకి వస్తుందన్నారు. జమిలీ ఎన్నికలు అంటున్నారని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా విశ్వసనీయతతో ప్రజల ముందుకు వెళ్దామన్నారు. ఈసారి జగనన్న 2.0 చూస్తారని అన్నారు. కార్యకర్తల కోసం జగన్ పని చేస్తే ఎలాఉంటుందో చూస్తారని అన్నారు. కార్యకర్తలు పడుతున్న ఇబ్బందులు చూసిన తర్వాత అండగా ఉండాలని నిర్ణయించుకున్నానని అన్నారు.

తిరుపతి

చిత్తూరు నెల్లూరు అనంతపురం

విలేకరులు కావలెను

సంప్రదించండి : 9440352036

# అక్కరపాక చెరువులో రియల్ ఎస్టేట్ దందా...





## అక్కరపాక పంచాయతీ రెవెన్యూ అధికారుల అండతో రెచ్చిపోతున్న భూభకాసురులు...

స్వర్ణసాగరం, దొరవారిసత్రం, ఫిబ్రవరి 06:

అక్కరపాక చెరువును సర్వే చేసి మా భూములను కాపాడాలని పలుమార్లు పంచాయతీ, మండల రెవెన్యూ అధికారులకు అక్కరపాక గ్రామ ప్రజలు మొరపెట్టుకున్న రెవెన్యూ అధికారులు మాత్రం స్పందించకపోవడంతో ఈ భూ ఆక్రమణల వెనుక రెవెన్యూ అధికారుల హస్తం ఉన్నట్టు గ్రామ ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యక్తులు శ్రీహరికోట పునరావస్తు కేంద్రం వాసుల ముసుగులో కొంతమంది అధికారులను లోబర్చుకుని అక్కర పాక పంచాయతీ కృష్ణాపురం సమీపంలోని చెరువులో రియల్ ఎస్టేట్ దందా కొనసాగిస్తున్నారు. అక్కరపాకు గ్రామ ప్రజలు తమ చెరువును కాపాడుకోవడం కోసం పోరాటం కొనసాగిస్తుంటే సహకరించవలసిన అధికారులు స్పందించకపోవడంతో భూభాకాశ్రులు కొంతమంది వ్యక్తుల ను డబ్బులు ఇచ్చి లోబర్చుకుని రౌడీయిజం కొనసాగిస్తున్నారు. మీడియా వారు ఈ విషయంలో జోక్యం చేసుకుని తమకు న్యాయం జరిగేలా చూడాలని అక్కరపాక గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

# బంగారుపాళ్యం లో సమగ్ర క్యాన్సర్ నిర్మూలన కార్యక్రమం

బంగారుపాల్యం.స్వర్ణసాగరం.ఫిబ్రవరి 6

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యాధికారి డాక్టర్ శిరీష ఆధ్వర్యంలో సమగ్ర క్యాన్సర్ నిర్మూలన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ శిరీష మాట్లాడుతూ సమగ్ర క్యాన్సర్ నిర్మూలన కార్యక్రమం ప్రధాన ఉద్దేశం వివిధ రకాలైన క్యాన్సర్లను మూడు రకాలుగా గుర్తించి నిపుణులైన వైద్యులచే చికిత్స చేయడం ద్వారా క్యాన్సర్ ను పూర్తిగా అరికట్టవచ్చునని తెలిపారు. క్యాన్సర్ తీవ్ర స్థితికి చేరకుండా చేయవచ్చని ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి క్యాన్సర్ పరీక్షలు మీ ఇంటి వద్దనే మీ ఏరియా ఆశా కార్యకర్తలు ఆరోగ్య కార్యకర్తలు మీకు తెలియ చేస్తారని ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని హాస్పిటల్ కు విచ్చేసిన రోగులకు, ప్రజలకు తెలిపారు. పురుషులు మహిళలు అనే భేదం లేకుండా శరీరంలో ఏ




భాగానికైనా క్యాన్సర్ రావచ్చునని ప్రధానంగా గర్భాశయ క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్, గర్భ సయ్య ముఖ ద్వారా క్యాన్సర్ గురించి తెలిపారు. వ్యాయామం లేకపోవడం శారీరక శ్రమ లేకపోవడం అధిక బరువు కలిగి ఉండటం పొగాకు మద్యం సేవించడం పౌష్టికాహారం తీసుకోకపోవడం బాల్యవివాహాలు చేసుకోవడం బిడ్డకు తక్కువ వ్యవధి కాలం తల్లిపాలు ఇచ్చే తల్లులకు కూడా క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని ఆమె తెలిపారు. కలయిక తర్వాత పీరియడ్స్ మధ్య మెనోపాజ్ తర్వాత దుర్వాసనతో కూడిన నీరు యోని ద్రవాలు రావడం రొమ్ము పై గడ్డలు రావడం రొమ్ము సైజులలో తేడా ఉండటం నోటి పూత తరచుగా రావడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని డాక్టర్ శిరీష తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు స్వరూప్, విజయకుమారి, రాఘుభావన, అఖిల్, భార్గవ్, హెడ్ నర్స్ సుమతి, హాస్పిటల్ సిబ్బంది ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పిల్లలు చదువులకు ఉచితంగా సామాగ్రి పంపిణీ చేసినఇన్ఫినిటీ పిన్ కార్ప్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్




స్వర్ణ సాగరం -తొట్టంబేడు,

తొట్టంబేడు మండలంలోని , పెద్ద కన్నలి,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు మండల ప్రాథమిక పాఠశాల ఎస్టీ కాలనీలో చదువుతున్న విద్యాల సౌకర్యార్థం. శ్రీకాళహస్తి నగరంలో ఉన్న ఇన్ఫినిటీ ఫిన్ కార్ప్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్, ముంబై వారు సి ఎస్ ఆర్ ప్రోగ్రాం ద్వారా పాఠశాలకు అవసరమైన దాదాపు ఒక్క లక్ష యాభైవేల విలువచేసే కుర్చీలు, టేబుల్స్, బీరువాలు ,వాటరు ఆర్వో సిస్టం ,మరియు విద్యార్థులకు అవసరమైన అట్టలు ,జామెంట్రీ బాక్సులు, సామాగ్రి ఉచితంగా పంపిణీ చేశారు .ఈ సంస్థ ఇండియాలో ఏడు రాష్ట్రాలలో హౌసింగ్ లోన్ ద్వారా పేద ప్రజల రుణ బాధలను తీరుస్తూ మరియు ఇటువంటి సేవా కార్యక్రమాలు ప్రతి సంవత్సరం చేయడం జరుగుతుంది. ఈ సంస్థ సీఈఓ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీశ్రీకాంత్ రవల్కర్ గారు మరియు రీజనల్ సేల్స్ మేనేజర్ మోహన్, మురళి, శివ మరియు ముఖ్య అతిథి తొట్టంబేడు ఎంపీడీవో సురేంద్రనాథ్ గారు పాల్గొన్నారు. ఈ సమావేశంలో దాత శ్రీకాంత్ రావల్కర్ గారు మాటాడుతూ విద్యార్థులందరూ మెరుగ్గా రాణించి ఉన్నతమైనటువంటి స్థానాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సంస్థ సీఈఓ గారు వివిధ ప్రాంతాల్లో కూడా ఇటువంటి కార్యక్రమాలు చేస్తానని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవయ్య, స్రవంతి మరియు గీత పాల్గొన్నారు .

## ప్రజ సమస్యల పరిష్కార మార్గంగా జనసేన భరోసా జానవాణి కార్యక్రమం



పోలవరం ఫిబ్రవరి 6 (స్వర్ణ సాగరం )

ఎంతో క్రమశిక్షణ గా ప్రజల సమస్యలు విని పరిష్కార మార్గంగా జనసేన పార్టీ అధినేత శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ (ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం) జనసేన భరోసా జనవాణి కార్యక్రమం జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం మంగళగిరి లో శ్రీకారం చుట్టారుమొదలుపెట్టినప్పటి నుండి ఎంతో వియవంతంగా జరుగుతుందిపోలవరం శాసన సభ్యులు చిర్రి బాలరాజు ఈ కార్యక్రమంలో పాల్గొని...సుదూరప్రాంతాలనుండి అర్జీలు పట్టుకుని వచ్చిన వారినుండి అర్జీలు స్వీకరించి, పరిష్కరిస్తూ, సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కరించాలని సూచించడం జరిగిందిఈ కార్యక్రమానికి మైలవరం జనసేన పార్టీ ఇంచార్జ్ ఆకుల గాంధీ , జనసేన పార్టీ వీర మహిళ కోఆర్డినేటర్ శ్రీమతి రావి సౌజన్య , లీగల్ సెల్ శ్రీమతి కె . దుర్గావతి పాల్గొన్నారు.

## ఆనందడోలీలో కాంగ్రెస్ శ్రేణులు



- దేశానికి గీటురాయి తెలంగాణ కుల గణన
- పదేళ్ల పాలన ప్రజలకు శాపమాయే!
- గత ప్రభుత్వం చేయలేనిది.. కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది
- జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ బత్తుల శ్రీనివాస్ యాదవ్

స్వర్ణసాగరం డోర్నకల్ ఫిబ్రవరి 06

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో జరిపిన కుల గణన దేశానికే ఆదర్శమని కాంగ్రెస్ మానుకోట జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ బత్తుల శ్రీనివాస్ యాదవ్ ఉద్ఘాటించాడు.గురువారం సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి,ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ చిత్రపటానికి క్షీరాభిషేకం జరిపారు.ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఏఐసీసీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ ప్రకటించిన విధంగా తెలంగాణలో కుల సర్వే జరగడం అన్ని వర్గాలకు ఉపయుక్తకరంగా ఉందన్నారు.భారతదేశంలో మరెక్కడా చేపట్టని విధంగా తెలంగాణలో కుల గణన జరిగిందన్నారు. కాంగ్రెస్ మాటిస్తే మడిమ తిప్పదని తెలిపారు.గత పదేండ్ల పాలనలో కదిలితే మెదిల్తే పాలాభిషేకాలు, కుంటలు,చెరువుల వద్ద భోజనాలు తప్ప ప్రజలకు మరే లబ్ధి చేకూరలేదని ఆయన ఆరోపించారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా ఉద్దీర మాటలతో పుణ్యకాలం గడిపేశారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తుందన్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం హర్షనీయమన్నారు.94 ఏండ్ల అనంతరం స్పష్టమైన నివేదికలు లేనప్పటికీ ప్రస్తుతం పలు అంశాలను క్రోడీకరించి శాసనసభలో ప్రవేశపెట్టారని తెలిపారు.బీసీ,ఎస్సీ,ఎస్టీ,ఓసి,మైనార్టీ అట్టడుగు వర్గాలకు న్యాయం చేసే విధంగా సీఎం రేవంత్ రెడ్డి కృషి చేశారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ వీరన్న, మాజీ వైస్ చైర్మన్ కోటిలింగం, నాయకులు హరి కృష్ణ, మాధ శ్రీను,రెడ్డబోయిన శంకర్, డీటీపీ మహేష్, ఖాదర్ బాబా, మామిడి నాగరాజు,ఫరిద్, ప్రవీణ్ ,రాంకోటి, డీజే శ్రీను, కాసాం శేఖర్, అంగోత్ వేంకన్న, భద్రం, విజయ్, తదితరులు ఉన్నారు

## గుడుంబా స్థావరాలపై దాడులు



స్వర్ణసాగరం డోర్నకల్ ఫిబ్రవరి 06

మహబూబాబాద్ ఎక్సేంజ్ , డిటిఎఫ్, వరంగల్ ఎన్ఫోర్స్మెంట్ స్థానిక పోలీసులు సంయుక్తంగా గుడుంబా స్థావరాలపై దాడులు చేశారు. గురువారం డోర్నకల్ మండలం హున్య తండా, బోడహట్య తండా,మరియు మహబూబాబాద్ పరిధిలో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. 46 లీటర్ల నాటు సారా,రెండున్నర క్వింటాల బెల్లం , 1000 లీటర్ల బెల్లం పానకం ద్విచక్ర వాహనం సీజ్ చేసి 10 మందిపై కేసు నమోదు చేసి తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు సీఐ చిరంజీవి తెలిపారు.ఎస్ఐ లు చంద్రశేఖర్ , అశోక్, ఆర్. కిరీటి డోర్నకల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# మరణమృదంగం మోగిస్తున్న మర్రిగుంట సర్కిల్

### రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు పొగట్టుకున్న హిందీ టీచర్ కరీమున్నిసా బేగం



రేణిగుంట స్వర్ణ సాగరం ఫిబ్రవరి 06

జాతీయ రహదారి పూతలపట్టు నాయుడుపేట మార్గ మధ్యలో రేణిగుంట మండలం మర్రిగుంట సర్కిల్ వద్ద, ఏర్పేడు మండలం పాపానాయుడు పేట హైస్కూల్లో హిందీ టీచర్ గా పనిచేస్తున్న కరీమున్నిసా బేగం విధుల నిమిత్తం ద్విచక్ర వాహనం లో ప్రయాణిస్తుండగా పల్లె వెలుగు ఆర్టీసీ బస్సు (ఏ పీ 03 5233) ఢీకొనడంతో అక్కడికక్కడే కుప్పకూలారు. అనంతరం 108 వాహనానికి సమాచారం అందించినప్పటికీ అంబులెన్స్ రావటం ఆలస్యమైన కారణాన పోలీసులు ప్రైవేటు వాహనంలో దగ్గరలోని అమరా హాస్పిటల్ కి తీసుకొని వెళ్ళగా వైద్యులు పరీక్షించి మార్గ మధ్యలోనే ప్రాణం పోయినట్టు నిర్ధారించారు. హిందీ టీచర్ కి భర్త ఖైరుద్దీన్ మరియు కిషోరావస్థ లోని ఇద్దరు కుమారులు ఉన్నారు. కరీమున్నిసా బేగం మరణ వార్త తో కుటుంబ సభ్యులైన భర్త ఖైరుద్దీన్, ఇద్దరు కుమారులు, బంధువులు మరియు స్నేహితులు శోక సముద్రంలో మునిగిపోయారు. గాజులమండ్యం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## మోహన్ నాయుడు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన హరి రమేష్



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఫిబ్రవరి 6

బంగారుపాళ్యం మండలం కొత్త వెంకటాపురం గ్రామానికి చెందిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రానైట్ అసోసియేషన్ జాయింట్ కార్యదర్శి రాళ్ళపల్లి మోహన్ నాయుడు కు సంక్రాంతి పల్లి టిడిపి యువ నాయకుడు హరి, సర్పంచ్ రమేష్ ఆధ్వర్యంలో సంక్రాంతి పల్లి గ్రామస్తులు కేక్ కట్ చేసి మోహన్ నాయుడు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వాదించారు.

## ఘనంగా మండల టిడిపి నాయకుడు మోహన్ నాయుడు జన్మదిన వేడుకలు



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఫిబ్రవరి 6

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రానైట్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ బంగారుపాళ్యం మండలం కొత్త వెంకటాపురం గ్రామానికి చెందిన రాళ్ళపల్లి మోహన్ నాయుడు జన్మదిన వేడుకలు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, పూతలపట్టు ఎమ్మెల్యే శ్రీ.మురళీ మోహన్, బంగారుపాళ్యం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎన్.పి. జయప్రకాష్ నాయుడు ఆధ్వర్యంలో కొత్తవేంకటాపురం గ్రామంలో జిల్లా లోని మోహన్ నాయుడు అభిమానులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కొత్త వెంకటాపురం మోహన్ నాయుడు యూత్ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి అభిమానులకు పంచి పెట్టారు అనంతరం మోహన్ నాయుడు ను కాణిపాకం వినాయక స్వామి ఆశీస్సులతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఎమ్మెల్యే లు పులివర్తి నాని,మురళీమోహన్,జయప్రకాష్ నాయుడు అభిమానులు ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నుండి అధిక సంఖ్యలో పాల్గొన్న అభిమానులకు భారీగా విందు భోజనం ఏర్పాటు చేశారు

## మాతృ వియోగ మండలాధ్యక్షున్ని పరామర్శించిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

రేణిగుంట స్వర్ణ సాగరం ఫిబ్రవరి 06



రేణిగుంట మండల టీడీపీ పార్టీ మండలాధ్యక్షుడు ముని చంద్రారెడ్డి తల్లి ఆనందమ్మ మృతి తో బాధలో మునిగిన కుటుంబాన్ని పరామర్శించడం కోసం నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి గురువారం గాజులమండ్యంలోని ఆయన నివాసానికి వెళ్లి మృతురాలు ఆనందమ్మ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మృతురాలు కుటుంబ సభ్యులుకు ఎమ్మెల్యే తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. రేణిగుంట మండల టీడీపీ నాయకులు ఎమ్మెల్యే వెంట ఉన్నారు.

# గ్రామాల అభివృద్ధిపై యువత ప్రత్యేక ద్రుష్టి పెట్టాలి: గుత్తి త్యాగరాజు

వరదయ్య పాలెం స్వర్ణ సాగరం ఫిబ్రవరి 06



వరదయ్యపాలెం నందు గుత్తి త్యాగరాజును బిఎన్ కండ్రిగ మండలం,కారణి మిట్టకు చెందిన పిట్టి రమణయ్య కలిశారు.ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త మోదుగుల పార్థసారధి రచించిన రైతు కోసం మహిళా పోరాటం నాటకం పుస్తకంను కారణి మిట్ట కు చెందిన పిట్టి రమణయ్య కు గుత్తి త్యాగరాజు అందజేశారు.ఈ సందర్భంగా జరిగిన సంభాషణలో...సమాజంలో వేగంగా మారుతున్న మార్పులలో మంచి,చెడు గుర్తించలేని పరిస్థితి ఉత్పన్నమవుతుందని,దీనిపట్ల యువత సన్మార్గంలో పయనించేందుకు అందరం కలసి ద్రుష్టి సారించాల్సిన అవసరం ఉందని అన్నారు.ప్రభుత్వం అభివృద్ధి,సంక్షేమము కొఱకు అనేక రకాల చర్యలు చేపడుతున్నప్పటికి,వాటిని సమ సమాజంలోకి తీసుకెళ్లే క్రమంలో యువత వారదులు కావాలని కోరారు.సమాజం పట్ల యువ విద్యావంతులు,మేధావులు ప్రత్యేక ద్రుష్టి పెట్టి మిగిలిన వారికి ఆదర్శంగా నిలవాలని అభిప్రాయపడ్డారు.ప్రజా ప్రయోజనం దృష్ట్యా,సమస్యల పరిష్కారం కొఱకు ప్రభుత్వం దృష్టికి,సరైన మార్గంలో సమస్యలు తీసుకెళ్లి,ప్రజా సమస్యల పరిష్కారంలో కూడా యువత ప్రత్యేక ద్రుష్టి పెటాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.ప్రభుత్వం కల్పించిన ఆన్లైన్ సేవలను అందిపుచ్చుకుని గ్రామాల అభివృద్ధికి సహకరించాలని యువతను ఈ సందర్భంగా కోరారు.

# నాటు తుపాకీతో దొరికిన ఇద్దరు వ్యక్తులు అరెస్టు

బంగారుపాల్యం.స్వర్ణసాగరం.ఫిబ్రవరి 6



బంగారుపాళ్యం మండల పరిధిలోని కే ఎం కండ్రిగ గ్రామ సమీపంలో తమిళనాడు రాష్ట్రం గుడియాతం విలుదోశ పాళ్యం గ్రామానికి చెందిన ఉపేంద్ర కుమారుడు కే.గోపి వయస్సు 29 సంవత్సరాలు అలాగే బంగారుపాళ్యం మండలం కే ఎం కండిగ గ్రామానికి చెందిన లోకనాథ కుమారుడు ఎల్ ఆనంద వయస్సు 30 సంవత్సరాలు ఇరువురు అడవి పందులను మరియు ఇతర జంతువులను వేటాడడం కోసం కేఎం ఖండిక గ్రామ సమీపంలో నాటు తుపాకిని తీసుకు వెళుతూ ఉండగా సమాచారం తెలిసిన బంగారుపాళ్యం సీఐ శ్రీనివాసులు తన సిబ్బందితో కలిసి పై తెలిపిన ఇరువురిని అరెస్టు చేసి వారి వద్ద నాటు తుపాకీని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించి నట్లు సీఐ శ్రీనివాసులు తెలిపారు

# పూతలపట్టులో జాతీయ నులిపురుగుల నివారణ ర్యాలీ




పూతలపట్టు స్వర్ణసాగరం ఫిబ్రవరి 6 :

డాక్టర్ ప్రియాంక ఎంబిబిఎస్ డాక్టర్ ప్రవీణ ఎంబిబిఎస్ మెడికల్ ఆఫీసర్స్ మరియు శ్రీనివాస్ మూర్తి కమ్యూనిటీ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ పూతలపట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఈరోజు గురువారం మధ్యాహ్నం నులిపురుగుల నివారణ కార్యక్రమంసందర్భంగా ర్యాలీ మరియు అవగాహన కార్య క్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి లు ఏఎన్ఎం లు ఆశా కార్య కర్తలు, సూపర్ వైజర్ లు పాల్గొన్నారు. పోస్టర్స్ ను ప్రదర్శించారు. ఫాంప్లెట్స్ పంచి పెట్టారు. ఈ నెల 10 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమం నిర్వహించ బడుతుంది.

# ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాలి.

రాష్ట్ర రైతు కమిటీ ఆర్గనైజేషన్ కార్యదర్శి శేఖర్ నాయుడు..

పెళ్లకూరు స్వర్ణసాగరం ఫిబ్రవరి 6.



ఆరు గానాలు కష్టపడి, అధిక పెట్టుబడులు పెట్టి పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాలని రాష్ట్ర రైతు కమిటీ ఆర్గనైజేషన్ కార్యదర్శి వట్టికుండల శేఖర్ నాయుడు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు కు వినతి పత్రం అందించారు. ఈ మేరకు విజయవాడలోని క్యాంప్ కార్యాలయంలో కలిసి విన్నవించారు. గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది ఎరువుల ధరలు, విత్తనాలు ధరలు, క్రిమిసంహారక మందుల ధరలు భారీగా పెరగడం వల్ల పెట్టుబడుల భారం అధికమైందని సూచించారు. అయితే ప్రస్తుతం కొనుగోలు ధరలకు సంబంధించి 6.33 రూపాయలు కేజీ ధాన్యంపై తక్కువగా కొనుగోలు చేయడం వల్ల తీవ్ర నష్టాలు సంభవిస్తున్నట్లు పేర్కొన్నారు. అందువల్ల రైతుల కష్టాలు, నష్టాలను గుర్తించి గిట్టుబాటు ధర కల్పించాలని మంత్రిని విజ్ఞప్తి చేశారు.

# స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

కాణిపాకం ,ఫిబ్రవరి 6 స్వర్ణ సాగరం



స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్. కాణిపాకం శ్రీ వరసిద్ది వినాయక స్వామివారిని దర్శించుకున్న శాసనమండలి సభ్యులు కంచర్ల శ్రీకాంత్ , స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి వేద పండితులచే ఆశీర్వాదం చేయించి అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ కోదండపాణి, స్థానిక నాయకులు, తదితరులు ఉన్నారు.

# అశ్రునయనాల మధ్య అధికార లాంచనాలతో అంతిమయాత్ర.





పెళ్లకూరు స్వర్ణసాగరం ఫిబ్రవరి 6.

భారమైన మనసులతో.... బరువెక్కిన హృదయాలతో...... చూపరుల గుండెలు పిండేసేలా బంధు మిత్రులందరూ బోరనా విలపిస్తూ... శోక సంద్రమై అశ్రునయనాల నడుమ కానిస్టేబుల్ మగ్గం నరసయ్య(35) పార్థివ దేహాన్ని గురువారం జీలపాటూరు గ్రామంలోని ఆయన నివాసం నుండి అధికార లాంచనాలతో తీసుకువెళ్లారు. బుధవారం గ్రామంలో జరిగిన పోలేరమ్మ జాతరలో భక్తులతో కలిసి అమ్మవారి ఘటం ఊరేగిస్తూ ఎంతో ఆనందంగా కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి మంగళహారతులు ఇచ్చేందుకు నరసయ్య సిద్ధమవుతుండగా ఒక్కసారిగా కుప్పకూలి హఠాన్మరణం చెందిన విషయం తెలిసిందే. 9వ బెటాలియన్ బృందం గ్రామానికి చేరుకుని నరసయ్య పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. వివాహమై 40రోజులు కూడా పూర్తి కానీ నరసయ్య కాలిపారాణి ఆరక ముందే మృత్యు ఒడికి చేరుకోవడంతో భార్య పార్వతి, తల్లి చెంగమ్మ, కుటుంబ సభ్యులు గుండెలు బాదుకుంటూ రోదించడం చూపరులను కంటతడికి గురిచేసింది. ఒక్కసారి మాట్లాడు బాబాయ్ అంటూ తన అన్న కుమార్తె గుండెలు బాదుకుంటూ విలపించడం చూపరులను కంటతడికి గురి చేసింది. బంధువులు, స్నేహితులు బాధాతప్త హృదయాలతో అంతిమయాత్రను కొనసాగించారు. బెటాలియన్ పోలీస్ బృందం వందన సమర్పణ చేశారు.

# టేకుమంద గ్రామంలో హత్యాయత్నం కేసులో ఇద్దరికి జైలుశిక్ష



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఫిబ్రవరి 6

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల పరిధిలోని టేకుమంద గ్రామంలో 2022 న జరిగిన హత్య ప్రయత్నం కేసులో టేకుమంద గ్రామానికి చెందిన ముద్దాయి ఎన్ఏ శ్రావణ్ కుమార్ అతని భార్య రోజాతో గొడవలు పడుతుండగా రోజా తండ్రి గంగులప్పకు శ్రావణ్ ఫోన్ చేసి మీ కుమార్తెను తీసుకెళ్లి పోవాలని లేకపోతే చంపేస్తానని చెప్పడంతో, వీరికి బంధువులైన వినోద్ కుమార్ సురేంద్ర టేకుమంద కు వెళ్లి గొడవలు ఎందుకు పడుచున్నారు అని శ్రావణ్ కుమార్ అతని తండ్రి సుబ్రహ్మణ్యం ను అడుగగా, శ్రావణ్ కుమార్ వారిపై కత్తులతో దాడి చేసి రక్త గాయాలు చేసినందుకు,శ్రావణ్ కుమార్ అతని తండ్రి సుబ్రహ్మణ్యం పై రెండు సంవత్సరాల క్రితం బంగారుపాళ్యం పోలీస్ స్టేషన్ నందు క్రైమ్ నెంబర్ 147/2022 న వీరిపై కేసు నమోదు చేయడం జరిగింది.హత్య చేయడానికి ప్రయత్నించిన కేసులో గురువారం చిత్తూరు కోర్టు జడ్జి పద్మజ ముద్దాయిలు ఇరువురికి 5 వేల రూపాయలు జరిమానా 3 నెలలు జైలు శిక్ష విధించడం జరిగింది.ఈ కేసును పబ్లిక్ ప్రాజిక్యూటర్ శైలజ వాదించగా ఈ కేసులో సకాలంలో సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టి ముద్దాయిలకు శిక్ష పడేలా చేసిన బంగారుపాళ్యం కోర్టు కానిస్టేబుల్ సురేంద్ర ను బంగారుపాళ్యం సిఐ కె.శ్రీనివాసులు అభినందించారు

# దళితులపై దాడి చేసిన అగ్రకులస్తులపై అటెంప్ట్ మర్డర్ కేసు నమోదు చేయాలి...!!



సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి జనార్ధన్ డిమాండ్.

స్వర్ణ సాగరం కె వి బి పురం :

కేవీబీ పురం మండలం మఠం దళిత వాడకు సంబంధించిన మాజీ సర్పంచ్ కల్పాటి వెంకటయ్య ఆయన సతీమణి పెంచలమ్మ లపై అదే గ్రామానికి చెందిన అగ్రకులస్తులు గల్లా సుదర్శన్ ఆయన భార్య చంద్రమ్మ కుమారులు కిషోర్ రాజా లపై అటెంప్ట్ మర్డర్ కేసు నమోదు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి జనార్ధన్ కెవిబిపురం మండల సిపిఎం పార్టీ కార్యదర్శి నాగలాపురం నాగరాజు డిమాండ్ చేశారు. గురువారం మఠం దళితులతో కలిసి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు అనంతరం తహసిల్దార్ మునిరత్నం కు నివేదిక సమర్పించారు.

# ఏజి&పి గ్యాస్ పైప్ లైన్ లపై తవ్వకాలు నిషేధం

స్వర్ణ సాగరం ఓజిలి ఫిబ్రవరి 06:




జిల్లాలోని ఓజిలి జాతీయ రహదారి కూడలి వద్ద ఉన్న ఏజీ%పి పరిశ్రమ నుండి నాయుడుపేట, మేనకూరు ఇండస్ట్రియల్ ఏరియా, అత్తివరం, గూడూరు తదితర ప్రాంతాల్లో గ్యాస్ పైప్ లైన్లు ఉన్నాయని, దీనిపై అవగాహన లేని వ్యక్తులు గ్యాస్ పైప్ లైన్ పై తవ్వకాలను నిషేధిస్తున్నట్లు పరిశ్రమ యాజమాన్యం గురువారం తెలియజేశారు. పైపులైన్ లపై తవ్వకాల కారణంగా గ్యాస్ లీక్ అయ్యి ఆస్తి నష్టం తో పాటు ప్రాణ నష్టం జరుగుతుందని పత్రికా ముఖంగా, అనౌన్స్మెంట్ ద్వారా ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఉన్నాయని పైపులైన్లపై జెసిబిలతో , ఇతర యంత్రాలతో తవ్వకాలు చేపట్టే ముందు ఏజిపి యాజమాన్యానికి ముందుగా సమాచారం తెలియజేయాలన్నారు. పైపులైన్లపై తవ్వకాలు జరుపకూడదని హెచ్చరిస్తున్నప్పటికీ కొందరు వ్యక్తులు సమాచారం తెలియజేయకుండా గ్యాస్ పైప్ లైన్ పైతవ్వకాలు జరిపి ఆస్తినష్టం కలిగించిన విషయం గా సదరు వ్యక్తుల పై ఏజిపి యాజమాన్యం చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. దయచేసి గ్యాస్ పైపులైన్ల కు దగ్గరగా మర్మతులు చేపట్ట దలచినవారు ఏజిపి యాజమాన్యం టోల్ ఫ్రీ నెంబర్ 1800 2022 999 ,7200108123 కు ముందుగా సమాచారం అందించి శిక్షా స్మృతి చట్టాలకు లోబడి సహకరించాలని కోరారు.

# దళితులపై మారణాయుధాలతో దాడి చేసిన అగ్రకులస్తులపై ఎస్సీ ఎస్టీ యాక్ట్ కేసు నమోదు.





స్వర్ణ సాగరం కె వి బి పురం :

దళితులపై కులం పేరుతో దూషిస్తూ మరణాయుధాలతో దాడి చేసిన అగ్రకులస్తులపై ఎస్సీ, ఎస్టీ యాక్ట్ కేసు నమోదైన సంఘటన తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం కె వి బి పురం మండలంలో గురువారం చోటుచేసుకుంది కేవీబీ పురం మండల సబ్ ఇన్స్పెక్టర్ నరేష్ ఇచ్చిన సమాచారం మేరకు మండలంలోని మఠం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కల్పాటి వెంకటయ్య ఆయన భార్య కల్పాటి పెంచలమ్మ పై కులం పేరుతో దూషించి దాడి చేసిన అదే గ్రామానికి చెందిన గల్లా సుదర్శన్ గళ్ళ చంద్రమ్మ గళ్ళ కిషోర్ గల్లా రాజా లపై ఎస్సీ ఎస్టీ ఆక్ట్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎం ఏ రాజుల కండ్రిగ సర్వేనెంబర్ 428 /2 లో 1.39 ఎకరాల అసైన్డ్ భూమి కల్పాటి వెంకటయ్య కుటుంబ ఆధీనంలో ఉంది. ఆ భూమి ప్రక్కనే గల్లా సుదర్శన్ కుటుంబానికి చెందిన భూమి ఉండడం గత కొంతకాలంగా వెంకటయ్య కుటుంబానికి సుదర్శన్ కుటుంబానికి భూతగాధ నడుస్తున్నది. గతంలో జరిగిన దాడిలో సుదర్శన్ కుటుంబం పై అట్రాసిటీ కేసు సైతం నమోదయి ఉంది. వెంకటయ్య కుటుంబాన్ని ఆ భూముల వద్దకు వెళ్లకుండా సుదర్శన్ కుటుంబం అడ్డు తగలడంతో ఈనెల 4వ తేదీ మంగళవారం సిపిఎం పార్టీ నేతలతో కలిసి వెంకటయ్య తహసిల్దార్ మునిరత్నం కు సమాచారం తెలపడంతో ఆగ్రహించిన సుదర్శన కుటుంబం గురువారం ఉదయం 7 గంటల ప్రాంతంలో వెంకటయ్య ఆయన భార్య పెంచలమ్మ పై దాడికి దిగారు కులం పేరుతో దూషిస్తూ దాడి చేయడంతో బాధితులు శ్రీకాళహస్తి ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు ఎస్సై నరేష్ ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు

# “మాజీ సిఎంకు”“మతి బ్రమణం’ 2 .0 విజన్ కొత్త నాటకం




జనసేన నేత బొబ్బేపల్లి విమర్శ

వెంకటచలం స్వర్ణ సాగరం ఫిబ్రవరి 6

మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి మతి భ్రమణం కారణంగా 2.0 కొత్త నాటకానికి దిగారని సర్వేపల్లి జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు విమర్శించారు.ముఖ్య అనుచరులందరూ ఒకరికొకరునాయకత్వాన్నివిభేదించి ఎవరి దారి వారు వెతుక్కుంటుండంతోఒక్కసారి కార్యకర్తల పైకి ప్రేమ పుట్టుకరావడం పట్ల ఆ పార్టీ నేతలు కార్యకర్తలుఆశ్చర్యపోతున్నారని పేర్కొన్నారుగతంలో తమ పాలనలో కార్యకర్తలను దూరంగా పెట్టిసలహాదారులమాటలతో ఇటు నేతలను కార్యకర్తలను విస్మరించారన్నారుమాజీ ముఖ్యమంత్రి హెూదాలో ఉండి కనీస భాష ఎలా వాడాలో తెలియకపోవడంతననుతన జైలు జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని కార్యకర్తలను కోరడం ఆయనలో ఏమాత్రం ఆత్మ పరిశీలన లేకపోవడం విచిత్రమన్నారు.రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన మాజీ సీఎంనుప్రజలు గత ఎన్నికలలో తిరస్కరించి 11 సీట్లకు పరిమితం చేశారన్నారు ఇప్పుడు అవన్నీ మరిచి చాణుక్యనీతులు వల్లిస్తున్నాడని ఎద్దేవా చేశారు

# సమాజానికి సూచనలు అందజేసిన సోమశేఖర్ రెడ్డి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వి కోట

వి.కోట స్వర్ణ సాగరం జనవరి 06:-

చిత్తూరు జిల్లా వి.కోట మండలంలో పోలీస్ స్టేషన్ నందు పనిచేస్తున్న మంచికి మారుపేరుఅయినటువంటిసబ్ ఇన్స్పెక్టర్ సోమశేఖర్ రెడ్డి మండలంలోని యువతని ఉద్దేశించి వారి తల్లిదండ్రులకు ఒక సందేశం ఇవ్వడానికి ఒక కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ,క్రమశిక్షణకు మారుపేరుగా ఉండే పాఠశాలల్లో విద్యార్థుల హెయిర్ స్టైల్ పై, వారి నడవడికపై ఎన్నిసార్లు హెచ్చరించినా, వారిప్రవర్తనలో మార్పు రావడం లేదు. ఉపాధ్యాయులు చూస్తూ, ఏమిచేయలేని నిస్సహాయ స్థితిలో ఉంటున్నారు.తల్లిదండ్రులకు తమ పిల్లలపై శ్రద్ధ, నియంత్రణ లేకపోతే ఇలానే తయారవుతారు.క్రమశిక్షణ మాటలతో రాదు. కొద్దిపాటి దండన, భయభక్తులు ఉంటేనే వస్తుంది.పిల్లలకి బడిలో భయంలేదు.ఇంట్లో భయం లేదు.

అందుచేతనే సమాజం ఈరోజు భయభ్రాంతులకి గురి అవుతున్నది.వాళ్ళే ఈ రోజుల్లో రౌడీలుగా తిరుగుతున్నారు.

అభం శుభం తెలియని వాళ్ళని పొట్టన పెట్టుకుంటున్నారు.ఆ తర్వాత పోలీసు వారి చేతుల్లో పడి కోర్టులలో శిక్షలకి గురవుతున్నారు.గురువుని గౌరవించని సమాజం వినాశకాలానికి గురవుతుందిఇది నిజం.గురువంటే భయం లేదు మరియు గౌరవం లేదు. ఇక చదువు, సంస్కారం ఎట్లా వస్తుంది?కొట్టొద్దు!తిట్టొద్దు! బడికి రానివాడ్ని ఎందుకు రావట్లేవు అని అడగొద్దు! చదవాలని, హెూమ్ వర్క్ అని, కొట్టినా తిట్టినా టీచర్లదే తప్పులి! 5వ తరగతి నుండే కటింగు స్టైలు, చినిగిన జీన్స్ గోడల మీద కూర్చోవడం. వెళ్ళే వారిని వచ్చే వారిని కామెంట్స్ చేయడం. అరేయ్ సార్ వస్తున్నారురా! అని అంటే, వస్తే రానియ్ అనే పరిస్తితిదరిద్రం ఏంటంటే, కొంతమంది తల్లి దండ్రులే మావాడు చదవకున్నా ఏమి కాదు, మావాడిని మాత్రం కొట్టవద్దు అంటున్నారులి.ఇంకొక విషయం ఏమిటంటే ఎవరు బాబు నీకు కటింగ్ చేయించినది అంటే మా నాన్న సార్ అంటున్నారులి.

పెన్ను ఉంటే పుస్తకం ఉండదు,పుస్తకం వుంటే పెన్ను వుండదు. కొనరు, తెచ్చుకోరు. భయం ఉండాలని రెండు దెబ్బలు వేద్దామంటే ఎటునుంచి పోయి ఎటువస్తాదో అని భయం. ఇవన్నీ చూస్తుంటే పిల్లల కంటే సార్లకే భయం ఎక్కువగా వుంది.కొట్టకుండా, తిట్టకుండా, భయం లేకుండా చదువు వస్తుందా...?భయం లేని కోడి బజారులో గుడ్డు పెట్టిందంటఅలానే ఉంది నేటి పిల్లల వ్యవహారంస్కూల్లో తప్పుచేసినా కొట్టకూడదు, తిట్ట కూడదు, కనీసం మందలించ కూడదు ప్రేమతో చెప్పాలట.

ఇదెలా సాధ్యమ్?మరి సమాజం ఎందుకు అలా చేయదు? మొదటి తప్పేకదా అని ఊరుకుంటుందా?మంచి నేర్పేవాళ్ళకి (స్కూల్లో) హక్కులుండవు. ప్రవర్తన మార్చుకో అని టీచర్ చిన్నప్పుడే కొడితే నేరం. వాడు పెద్దయ్యాక అదే తప్పు చేస్తే మరణం.తల్లిదండ్రులకు నా మనవి. పిల్లల్లో మార్పు కేవలం ఉపాధ్యాయుల తోనే జరుగుతుంది. ఎక్కడో



ఒకటో అరో ఒకరిద్దరు టీచర్లు చేసిన తప్పులకు, అందరి ఉపాధ్యాయులకు ఆపాదించవద్దు. 90 శాతం టీచర్లు పిల్లలు బాగుండాలనే వ్యవహరిస్తారు

ఇది యదార్థం. ఇకనైనా ప్రతీ చిన్న విషయానికి టీచర్లను నిందించవలదు. మేము చదువుకునే రోజుల్లో కొంతమంది టీచర్లు మమ్మల్ని కొట్టేవారు.అయినా ఏనాడు మా పేరెంట్స్ వచ్చి టీచర్లను నిలదీయలేదు.

మా బాగు కోసమే అని అనుకునేవారు.

ముందుగా తల్లి దండ్రులు టీచర్ అంటే గౌరవం, భయం ఉండేటట్లు పిల్లలకు మానసిక తర్ఫీదు ఇవ్వాలని మనవి.తల్లి తండ్రులు ఒక్కసారి మీ పిల్లల భవిషత్ పై ఆలోచించండి..పిల్లలు చెడిపోవడానికి స్నేహితులు, ఫోన్లు, మీడియా 60 , కానీ 40 మాత్రం తల్లి దండ్రులే..!

పిల్లల్ని గారాబం శృతిమించితే మొత్తానికే నష్టం వస్తుంది.. పిల్లల పట్ల మనం పాటిస్తున్న అజ్ఞానం, మూఢ నమ్మకాలు, స్వార్థం, అతి ప్రేమ వారిని చాలా వరకు బద్ధకస్తుల్ని చేస్తూ వారిని నాశనం చేస్తున్నారు.ఇప్పుటి తరం 70% పిల్లలు.తల్లిదండ్రులు కారు, బండి శుభ్రం మంటే తుడవరు.మంచి నీళ్ళు, పాలు, కిరాణా సరుకుల కోసం బయటికి వెళ్ళమంటే వెళ్లరు.లంచ్ బ్యాగ్ లు, స్కూల్ బ్యాగులు శుభ్రం చేసుకోరు.కనీసం ఇంటి దగ్గర చిన్న చిన్న పనులలో సహాయం చేయరు.రాత్రి 10 గంటలలోపు పడుకుని, ఉదయం 6 లేదా 7 గంటలలోపు నిద్ర లేవరు.

గట్టిగా మాట్లాడితే ఎదురు తిరగబడి సమాధానం చెబుతారు.తిడితే వస్తువులను విసిరి కొడతారు. ఎప్పుడయినా దాచుకోమని డబ్బులు ఇస్తే మనకు తెలియకుండా ఐస్ క్రీమ్స్, కూల్ డ్రింక్స్ , నూడుల్స్, ఫ్రెండ్స్ కి పార్టీలు, ఫ్రెండ్స్ కోసం గిఫ్ట్ లు కొనుగోలు చేస్తున్నారు. మైనర్ పిల్లలకి బైక్లు ఇవ్వడం వారు ఆక్సిడెంట్లకు చేయడం కేసులలో ఇరుక్కోవడం

ఆడపిల్లలు అయితే తిన్న కంచం కూడా కడగటం లేదు.ఇల్లు ఊడ్చమంటే కోపాలు వచ్చేస్తున్నాయి.అతిథులు వస్తే కనీసం గ్లాసేడు మంచి నీళ్ళు ఇవ్వాలన్న ఆలోచనలేని అమ్మాయిలు కూడా ఉన్నారు.20 సంవత్సరాలు దాటినా చాలామంది ఆడపిల్లలకు వంట చేయడం రాదు.బట్టలు పద్ధతిగా ఉండాలంటే ఎక్కడలేని కోపం వీరికి.కల్చర్, ట్రెండ్, టెక్నాలజీ పేరిట వింత పోకడలు.వారిస్తే వెర్రి పనులు.మనమే పిల్లలచేత అవన్నీ చేయించడం లేదు.పై వాటికి కారణం మనమే. ఎందుకంటే మనకు అహం,పరువు మరియు ప్రతిష్టలు అడ్డొస్తున్నాయి.చూసేవాళ్లకు మనం మంచి హెూదాలో ఉండాలి. రిచ్ లుక్, స్టేటస్ మెయింటైన్ చేయాలి అని భ్రమలో ఉన్నాం.గారాబంతో పెరిగిన వారు మధ్యలో మారమంటే మారడం అస్సలు జరగదు..వారిని కష్ట పెట్టమని కాదు ఇక్కడ చెప్పేది కష్టం గురించి తెలిసేలా పెంచండి.

కష్ట%శీ%, డబ్బు, సమయం, ఆరోగ్యం విలువ తెలియకపోతే.. వారికి జీవితం విలువ తెలియదు.ప్రేమతో, గారాబంగా మనం చేస్తున్న తప్పుల వలన కొందరు యువత 15 ఏళ్లకే ప్రేమ – దోమ అనటం,సిగరెట్స్, మందు, బెట్టింగ్, డ్రగ్స్, దొంగతనాలు, రేప్ లు, హత్యలు చేస్తున్నారు.లి

మరికొంతమంది సోమరిపోతులా తయారవుతున్నారు..

అభినయాలు కనపడడం లేదు, అణకువగా ఉండటం రాదు, సంస్కృతి, సంప్రదాయాలు పట్టించుకోవడం లేదు..

ఇలాగే ఉంటే కొంత కాలానికి తల్లి దండ్రులను గౌరవించే పద్ధతి కూడా లేకుండా పోయినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు..భార్యకు వంట వండటం సరిగా రాదని నేటి యువత బిర్యానీలు, కర్రీ పాయింట్ ల వెంట పడుతూ చిన్న వయసులోనే గ్యాస్టిక్ అల్సర్, గాల్ బ్లాడర్ స్టోన్స్ , కిడ్నీ స్టోన్ ల బారిన పడుతున్నారు..మరొక ఫ్యాషన్ ఏమిటంటే పెరుగు మజ్జిగ తీసుకుంటే వాంతులు చేసుకోవడం. కొన్ని ఆహార పదార్థాలు ఎంత ఆరోగ్యకరమైన కూడా వాళ్లకు అనవసరం.

కాలేజీ పిల్లలయితే సరిగ్గా ఒక పిడికిలి పట్టేంత టిఫిన్, లంచ్ చిన్న బాక్సు రైస్.. చాలామంది ఫ్రూట్స్ అసలు తినరు.

గర్భవతులైన తరువాత వారి బాధలు వర్ణనా తీతం. టోటల్ మెడిసిన్ మీద డిపెండ్ అవడం, 100 లో 90 మంది సిజేరియన్ ద్వారా పిల్లల్ని కంటున్నారంటే వారి శారీరక పటుత్వం ఎంత పడిపోయిందో ఆలోచించండి. అలా ఉంటే పుట్టే పిల్లలు కూడాఏదో ఒక జన్యులోపంతో పుడుతున్నారు..

03వ తరగతి పిల్లాడికి సోడాబుడ్డి లాంటి కళ్ళద్దాలు.

05వ తరగతి వారికి అల్సర్, బీపీలు.10 వ తరగతి దాటేలోపు ఎన్నో ఆరోగ్య సమస్యలొస్తున్నాయి..వీటన్నికి కారణం మనం. మన పిల్లలను సరైన పద్ధతిలో పెంచక పోవడమే. అందుకే తల్లి దండ్రులు మారాలి.రేపటి సమాజానికి ఏమి నేర్పుతున్నామో ఒక్కసారి ఆలోచన చేయండి. సంస్కృతి సాంప్రదాయం అంటే ఏమిటి...?కేవలం గుడికి , దర్గా లకు వెళ్లి పూజలు, ప్రార్థనలు చేసి మన సంస్కృతి సాంప్రదాయం అని పిల్లలకు అలవాటు చేస్తున్నాము. అది మాత్రమే కాదు.సాంప్రదాయం అంటే అలా అనుకోవడం కొంత పొరపాటు..పిల్లలకు.. బాధ్యత ,మర్యాద,గౌరవం కష్టం, నష్టం,ఓర్పు,సహనం,దాతృత్వం, ప్రేమ,అనురాగం,సహాయంసహకారం, ాయకత్వం,మానసిక ధృఢత్వం,కుటుంబ బంధాలు,అనుబంధాలు దైవ భక్తి,దేశ భక్తికొంచెం కష్టమైనా సరే ఇవి తప్పక చిన్న వయసులోనే పిల్లలకు అలవాటు చేయాలి..మంది కోసం బ్రతకద్దు మన ఆరోగ్యం, మన ఆనందం కోసం బ్రతుకుదాం.ఇవన్ని అలవాటు అయితే ఆరోగ్యం, మానసిక పరిస్థితి, సామాజిక స్పృహ, ఉత్తమ జీవన విధానం వారికి అందించిన వారమవుతాం..భావితరాల పిల్లల కోసం ,పిల్లలను మార్చే బాధ్యత మన అందరిపై కలదుఅని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు.

## స్వీపీసి సెంటర్ నందు తయారైన వర్మి ఎరువు అమ్మకం కౌంటర్ ఏర్పాటు



కాణిపాకం, ఫిబ్రవరి 6 స్వర్ణ సాగరం

స్వీపీసీ సెంటర్ నందు తయారైన వర్మి ఎరువు అమ్మకం కౌంటర్ ఏర్పాటు. కాణిపాకం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద 6 వ తేదీ నా స్వీపిసి సెంటర్ నందు తయారైనా వర్మీ ఎరువు అమ్మకం కౌంటర్ ఏర్పాటు చేయడమైనది. సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు కార్యక్రమానికి హాజరై వర్మీ ఎరువును కొనుగోలు చేయడమైనది. గ్రామస్థులు కూడా ఈ ఎరువును కొనుగోలు చేయడానికి ఆసక్తి కనపరుస్తున్నారు. శుక్రవారం జరిగే వారపు సంత నందు కూడా వర్మీ ఎరువు అమ్మకం స్టాల్ ఏర్పాటు చేస్తున్నామని పంచాయతీ కార్యదర్శి కుసుమ కుమారి తెలియజేసారు. ఈ కార్యక్రమం లో స్విపిసి సిబ్బంది విజయ్, శాంతి, ఇంద్రాణి, పంజు తదితరులు పాల్గొన్నారు

## ఎస్సీ వర్గీకరణ కులగణన అభినందనీయం



అంబేద్కర్ సేవా సంఘం పట్టణ ఉపాధ్యక్షుడు రమణయ్య

స్వర్ణసాగరం డోర్నకల్ ఫిబ్రవరి 06

కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు ఎస్సీ వర్గీకరణ కుల గణన చేపట్టడం అభినందనీయమని అంబేద్కర్ సేవా సంఘం డోర్నకల్ పట్టణ ఉపాధ్యక్షుడు ఏపూరి రమణయ్య అన్నారు.గురువారం గాంధీ విగ్రహానికి పూలమాల వేసి హర్షం వ్యక్తం చేశారు. అనంతరం వర్గీకరణ కోసం పోరాటం చేసిన మాదిగ అమరవీరులకు జోహార్లు అర్పించారు.మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి చేసిన 30 ఏళ్ళ సుదీర్ఘ పోరాటానికి పరిష్కారం దొరికిందన్నారు. దీనివల్ల విద్య ఉద్యోగ అవకాశాల్లో దళిత యువకులకు ఉపకులాలకు న్యాయం జరుగుతుందన్నారు. ఇది చరిత్రత్మక ఘట్టం అని అయన అభివర్ణించారు. సీఎం రేవంత్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్, కు ధన్యవాదాలు తెలిపారు.

## స్వర్ణ భారత్ ట్రస్ట్ చైర్మన్ దీపావ వెంకట్ కుమారుడుకి శుభాకాంక్షలు తెలియజేసిన తిరుమల హరినాథ్



కాణిపాకం ఫిబ్రవరి 6 స్వర్ణ సాగరం

స్వర్ణ భారత్ ట్రస్ట్ చైర్మన్ దీపా వెంకట్ కుమారుడికి శుభాకాంక్షలు తెలియజేసిన తిరుమల హరినాథ్. కాణిపాకం గురువారం నూతనంగా వివాహం జరిగిన శుభ సందర్భంగా విష్ణ కార్స్ మేనేజింగ్ డైరెక్టర్ విష్ణు స్వాతిక కి ,విష్ణ కార్స్ మేనేజర్ తిరుమల హరినాథ్ వివాహ శుభాకాంక్షలు తెలియజేసి పుష్పగుచ్ఛం అందజేశారు, ఈ కార్యక్రమంలో స్వర్ణభారత్ ట్రస్ట్ చైర్మన్ దీప వెంకట్, సీఈఓ నవీన్ కుమార్ శ్వేత తదితరులు పాల్గొన్నారు

## వైయస్సార్ పార్టీ పూతలపట్టు నియోజకవర్గంలో నామినేటెడ్ పదవులు కు నియామకం











ఐరాల ఫిబ్రవరి 6 స్వర్ణసాగరం

పూతలపట్టు నియోజకవర్గం వైఎస్ఆర్ పార్టీ లో పలు నామినేటెడ్ పదవులకు అభ్యర్థులు నియామకం. గురువారం పార్టీ కార్యాలయం నుండి వెలువడిన నామినేటెడ్ పదవుల జాబితాలో పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలానికి చెందిన మట్టపల్లి ప్రతాప్ రెడ్డి పూతలపట్టు నియోజకవర్గం వైఎస్ఆర్ పార్టీ బూత్ కమిటీ అధ్యక్షుడుగా, వైయస్సార్ పార్టీ పూతలపట్టు నియోజకవర్గం ప్రచార విభాగ అధ్యక్షుడిగా ఆవుల రమణ, వైయస్సార్ పార్టీ పూతలపట్టు నియోజకవర్గం పంచాయతీ రాజ్ వింగ్ అధ్యక్షుడుగా ఓబుల్ రెడ్డి, వైయస్సార్ పార్టీ పూతలపట్టు నియోజకవర్గం కల్చరల్ వింగ్ పదవికి నియమితులైన ఎన్. సుధీర్, వీరు మాట్లాడుతూ పదవులకు నియమించినందుకు వైఎస్ఆర్సిపి అధ్యక్షులు మాజీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి కి, చిత్తూరు జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి కి ,మాజీ మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి, పూతలపట్టు నియోజకవర్గ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్ కి, ఐరాల మండల కన్వీనర్ బుజ్జి రెడ్డి కి ,సీనియర్ నాయకులు చలపతి రెడ్డి, సి. చంద్రారెడ్డి, ఐరాల మండల వైఎస్ఆర్సిపి నాయకులందరికీ ఈ బాధ్యత అప్పగించినందుకు వైఎస్ఆర్సిపి పార్టీ కోసం సాయి శక్తుల కష్టపడతామని ఇచ్చినటువంటి పదవికి గాను న్యాయం చేస్తామని తెలియజేస్తూ ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## వైసిపి పూతలపట్టు నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షుడిగా ఎంపికైన మండలానికి చెందిన ఎమ్ తేజస్ రెడ్డి



స్వర్ణసాగరం తవణంపల్లె ఫిబ్రవరి-6

వైసిపి అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పూతలపట్టు నియోజకవర్గం కు సంబంధించి వివిధ విభాగాలకు అధ్యక్షులు ను ఎన్నుకోవడం జరిగింది. ఇందులో వైఎస్ఆర్సిపి పూతలపట్టు నియోజకవర్గం ఇన్చార్జ్ మరియు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్ అధ్యక్షతన పూతలపట్టు నియోజకవర్గం యువజన విభాగ అధ్యక్షుడిగా తవణంపల్లి మండలం క్రాస్ రోడ్ పైపల్లెకు సంబంధించిన ఎం తేజస్ రెడ్డిని అధిష్టానం నియమించడం జరిగింది. తేజస్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీని బలోపేతం చేయడానికి మా వంతు సహాయ సహకారాలు అందిస్తానని అలాగే పూతలపట్టు నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షుడిగా నాపై నమ్మకం ఉంచి నన్ను ఈ పదవికి ఎన్నుకున్నందుకు పూతలపట్టు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ డాక్టర్ సునీల్ కుమార్ కి మరియు రాయలసీమ జిల్లాల పార్టీ సమన్వయకర్త పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డికి ఎంతో రుణపడి ఉంటాను అని తెలియజేస్తూ పార్టీకి పార్టీ ప్రతిష్టకి భంగం కలగకుండా తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియచేయడం జరిగింది.

## స్టెమి ప్రోగ్రాం పై ప్రజలకు అవగాహన కార్యక్రమం

స్వర్ణసాగరం ఐరాల, ఫిబ్రవరి 6



స్టెమి ప్రోగ్రాం పై ప్రజలకు అవగాహన కార్యక్రమం. గురువారం ఐరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పి. కొత్తకోట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కుమార్ రాజా , డాక్టర్ వెంకటేశ్వరరావు ఐరాల వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ , ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో స్టెమి ప్రోగ్రామ్ కు సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగినది.గుండె నొప్పి కలిగినప్పుడు ప్రాణాపాయ స్థితి నుంచి తేనెక్టేప్లాస్ అనే ఇంజక్షన్ ఇవ్వడం ద్వారా రోగిని సుమారుగా మూడు గంటల పాటు రక్తనాళాలకు సంబంధించి రక్తం గడ్డ కట్టకుండా ఆపడం ద్వారా రోగిని ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడవచ్చు అని తెలిపారు. ఈ ఇంజక్షన్ పి.కొత్తకోట సామాజిక ఆరోగ్య కేంద్రం నందు అందుబాటులో ఉన్నదని, ఈ ఒక్క ఇంజక్షన్ ఖరీదు సుమారుగా 45 వేల రూపాయలుగా ఉండగా వీటిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము రోగులకు ఉచితంగా అందిస్తుంది. కావున ప్రతి ఒక్కరూ ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వము కల్పించినటువంటి ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం

కోట స్వర్ణసాగరం ఫిబ్రవరి 6



కోట మండలం చిట్టేడు గ్రామంలో పూరిగుడిసె దగ్ధమైన సంఘటన గురువారం చోటుచేసుకుంది. గ్రామంలోని గిరిజనైన కుడుముల చిన్న అంకయ్య పూరిగుడిసె ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో అగ్నికి పూర్తిగా దగ్ధమైంది.ఈ ఘటనలో ఇంటిలోని వంట సామాగ్రి టీవీ, మంచినీటి మోటారు,వంట సామాగ్రి, బట్టలు తదితర సామాన్లు పూర్తిగా కాలి బూడిద అయ్యాయి.సంఘటన జరిగిన సమయంలో చిన్న అంకయ్య వారి కుటుంబ సభ్యులు జీవనాధారం నిమిత్తం పనులకు పోవడంతో వారికి ఎటువంటి ప్రమాదం జరగలేదు.సంఘటన స్థలానికి కోట ఫైర్ సిబ్బంది చేరుకొని మంటలను అదుపు చేశారు అప్పటికే పూరి గుడిసె మొత్తం పూర్తిగా దగ్ధమైంది.విషయం తెలుసుకున్న టీడీపీ కోట మండల ఎస్సీ సెల్ నాయకులు యాకసిరి చిన్నయ్య ప్రస్తుత కుటుంబ జీవనం కోసం ఒక 25 కేజీల బియ్యం,2000 రూపాయల ను అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ కూలి పనులకు పోతే కానీ పూట గడవని సర్వం కోల్పోయిన తమకి ప్రభుత్వం అండగా నిలబడాలని,ఎవరైనా దాతలు సహాయం చేయగలరని వారు కోరారు.

ప్రకాశం
ఒంగోలు గుంటూరు శ్రీసత్యసాయి
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9966555303

# వైసిపి అప్పులు ప్రభుత్వంపై భారం

## సంక్షేమం పేరుతో వైసిపి బురిడీ
## ప్రజా సంక్షేమం అభివృద్ధికి కృషి
## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం
## సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదు
## ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు




**పర్చూరు స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 06:**

వైసీపీ ప్రభుత్వ హయాంలో చేసిన అప్పుల కుప్ప కూటమి ప్రభుత్వానికి పెను భారంగా మారిందని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ మాజీ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. గురువారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఆయా సమస్యలపై స్పందించిన ఆయన అధికారులకు తక్షణమే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి నిర్లక్ష్య పాలన ప్రజలకు శాపంగా మారిందన్నారు. సంక్షేమ పథకాల పేరుతో వైసిపి అధికారం చేజిక్కించుకొని ప్రజలను బురిడీ కొట్టించారని మండిపడ్డారు. విచ్చలవిడిగా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి ప్రజలపై భారాలు మెపిందన్నారు. అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. ఆరు నెలల కాలంలో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేసి సంక్షేమ రాజ్యానికి బాటలు వేసిందన్నారు. ఆరు నెలల్లో ప్రజా ఉపయోగ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. అన్ని వర్గాల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక ప్రణాళికలతో పా లన సాగిస్తున్నారని వివ రించారు. ప్రజా సంక్షే మానికి అభివృద్ధికి పెద్దపీట వేయాలని అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలన్నారు. అధికారులు నిర్లక్ష్యం వీడి అభివృద్ధి సంక్షేమం దిశగా పనిచేయాలన్నారు. నాయకులు కార్యకర్తలు సమిష్టిగా గ్రామాలు అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేసేం దుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆరు నెలల కాలంలో కోట్లాది రూపాయల నిధులను తీసుకువచ్చి సిమెంట్ రోడ్లు డ్రైనేజీలు గోకులాలు , పాఠశాలల భవనాలు ప్రహరీలు నిర్మాణం చేపట్టామన్నారు. క్రీడ ప్రాంగణాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేశామని గుర్తు చేశారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఇప్పటికే కొన్ని పథకాలు అమలు చేశామని మిగిలిన పథకాలన్నీ అమలు చేస్తామన్నారు. త్వరలో సూపర్ సిక్స్ పథకాలన్నీ ప్రజలకు అందించేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు వెల్లడించారు.

**ఎస్వీ రావు కు నివాళి...** జొన్న తాళి గ్రామ సర్పంచ్ శానంపూడి నాగేంద్రమ్మ భర్త ఎస్వి రావు పార్థివ దేహానికి ఎమ్మెల్యే ఏలూరి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఎస్వి రావు మృతి కుటుంబానికి తీరనిలోటు అన్నారు. విశ్రాంత భీమా అధికారిగా తెలుగుదేశం పార్టీ నేతగా ప్రజ లకు ఎనలేని సేవ చేశారని గుర్తు చేశారు. గ్రామాభివృద్ధిలో కీలక భూమిక పోషిం చారని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. జన రల్ ఇన్సూరెన్స్ ఎస్డిఎం గా పనిచేసిన ఆయ న ప్రజలకు పుత్కర పరిస్థితిలో సాయం అందిస్తూ ప్రజల మన్ననలు పొందారన్నారు. ఎస్వి రావు మృతి చాలా బాధాకరం అన్నారు.

**అగ్ని ప్రమాదంపై ఎమ్మెల్యే ఏలూరి...** పర్చూరు టిడిపి బీసీ సెల్ నేత కోడూరి శేష బ్రహ్మాచారి టింబర్ డిపో షార్ట్ సర్క్యూట్ పై ఎమ్మెల్యే ఏలూరి బ్రహ్మంతో ఫోన్లో మాట్లాడారు.. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంపై విచారం వ్యక్తం చేశారు. బ్రహ్మాన్ని ఓదార్చారు.

# ఐదేళ్ల పాలనలో విధ్వంసకరమైన వ్యవస్థలన్నిటిని గాడిలో పెట్టిన కూటమి ప్రభుత్వం

## డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

**దర్శి, స్వర్ణసాగరం, జనవరి 6:**

ఇచ్చిన హామీలను, జగన్ రెడ్డి పెట్టి పోయిన బకాయిలను ఒక్కొక్కటిగా తీర్చికుంటూ పోవడం చూసి ఓర్వలేని జగన్ రెడ్డి ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారని దర్శి నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. బడ్జెట్ అప్పులు 6.46 లక్షల కోట్లు, పెట్టిపోయిన బకాయిలు 1.40 లక్షల కోట్లు, బడ్జెట్ ఏతర అప్పులు 2 లక్షల కోట్లు కలిపితే సుమారు 9.72 లక్షల కోట్లు నేటికి తేలాయి అని ఆమె అన్నారు. ఇచ్చిన హామీల్లో ఏ ఒక్క హామీని అమలు చేయకుండా వాటిని గంగలో కలిపారు కాబట్టే ప్రజలు జగన్ రెడ్డిని, వైసీపీనీ గంగలో కలిపారు అని ఆమె అన్నారు. రాష్ట్ర ఆర్థిక రంగాన్ని చిన్నాభిన్నం చేసి అన్ని రంగాలను అదఃపాతాళంలోకి నెట్టేసిన జగన్ రెడ్డి నేడు కూటమి ప్రభుత్వం విషం చిమ్మడం విడ్డూరం అని అన్నారు. చెప్పిన అబద్ధాన్నే మరలా మరలా చెప్పడం, అబద్ధాలను నిజాలుగా చిత్రీకరించడంలో జగన్ రెడ్డి ఆరితేరాడని గురువారం ఆమె ఒక పత్రికా ప్రకటనలో ధ్వజమెత్తారు. చంద్రబాబు ని ఏకవచనంతో జగన్ రెడ్డి సంబోధించడాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం అని ఆమె అన్నారు. లక్షల కోట్లు లూటీలు చేసి, 31 క్రిమినల్ కేసులు నెత్తి మీద పెట్టుకొని, ప్రజలు సమాధానం చెప్పలేక పారిపోయిన వ్యక్తి విలువలు, విశ్వసనీయత, విధ్వంసాల గురించి జగన్ రెడ్డి మాట్లాడడం హాస్యాస్పదం అని ఆమె అన్నారు. ప్రజలను మరోసారి మోసం చేసేందుకు గంటలపాటు జగన్ రెడ్డి కూటమి ప్రభుత్వం పై పచ్చి అబద్ధాలాడాడు అని ఆమె అన్నారు. జగన్ రెడ్డి విధ్వంసానికి గురైన రంగాలను చక్కదిద్దడంలో చంద్రబాబు నిమగ్నం అయ్యారని ఆమె అన్నారు. జగన్ రెడ్డి విధ్వంసం చేసిన ప్రజారాజధాని అమరావతి, ఉమ్మడి గోదావరి జిల్లాల జీవనాడి పోలవరాన్ని నేడు చంద్రబాబు వేగవంతం చేశారు అని అన్నారు. ఐదేళ్లలో జగన్ రెడ్డి యువతకు ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని, నేడు 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా చంద్రబాబు అడుగులు వేస్తున్నారు అని అన్నారు. అది 90 శాతం పూర్తి అవుతున్నట్లు దావోస్ పర్యటనతో తేలిపోయిందని, జగన్ రెడ్డి నాశనం చేసిన అనేక సంక్షేమ పథకాలను తిరిగి గాడిలో పెట్టింది చంద్రబాబు అని ఆమె అన్నారు. 4 వేల సామాజిక పెన్షన్, వికలాంగులకు 6 వేలు, మంచంపై నుంచి లేవలేని స్థితిలో ఉన్నవారికి 15 వేలు పెన్షన్ అందించి దాదాపు 64 లక్షల మంది జీవితాల్లో వెలుగులు నింపింది చంద్రబాబు అని అన్నారు. లేని చట్టాలను తీసుకువచ్చి రాష్ట్రంతో జగన్ రెడ్డి ఐదేళ్లు ఆడుకున్నారని, 30 వేల మంది ఆడపిల్లలు ఏమయ్యారో తెలియలేదు అన్నారు. రాష్ట్రాన్ని గంజాయికి అడ్డాగా జగన్ రెడ్డి మార్చితే నేడు గంజాయి, డ్రగ్స్ పై కూటమి ప్రభుత్వం ఉక్కుపాదం మొపింది అని అన్నారు. విద్యా రంగాన్ని జగన్ రెడ్డి భ్రష్టు పట్టించారని, గాడి తప్పిన విద్యా రంగాన్ని తిరిగి గాడిలో పెట్టేందుకు మంత్రి నారా లోకేష్ అహర్నిశలు కష్టపడుతున్నారు అని అన్నారు. 80 శాతం విధానపరమైన నిర్ణయాలను తీసుకొని విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు బడుల్లో అనువైన మౌలికసదుపాయాలను కల్పిస్తున్నారు అని అన్నారు. ఐదేళ్లల్లో జగన్ రెడ్డి పారిశ్రామిక రంగాన్ని ఏనాడు పట్టించుకోలేదు, విశాఖపట్టణాన్ని నాసనం చేసి రుషికొండపై సుమారు 500 కోట్లు విలువైన విశాలవంతమైన భవనాన్ని కట్టుకున్నాడు అని అన్నారు. ప్రజా ధనాన్ని వృధా చేసిన జగన్ రెడ్డి నేడు ఉత్తముడిలా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ గురించి మాట్లాడటం ఆశ్చర్యకరంగా ఉందని అన్నారు. నేడు విశాఖను ఐటీ హబ్‌గా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని, 2 లక్షల విలువగల ప్రాజెక్టులకు ఏకంగా దేశ ప్రధానే వచ్చి శంకుస్థాపన చేయించిన ఘనత చంద్రబాబు దే నని ఆమె అన్నారు. స్టీల్ ప్లాంట్‌ను అమ్మేసి ఆస్తులు పంచుకుందామని జగన్ రెడ్డి చేయని ప్రయత్నం లేదని, నేడు స్టీల్ ప్లాంట్ పరిరక్షణ బాధ్యతను తన భుజాలపై వేసుకొని ఆర్థిక భరోసాతో పాటు శాశ్వత పరిష్కారాన్ని తీసుకువచ్చిన ఘనత చంద్రబాబు దే నని ఆమె అన్నారు. పెట్టుబడుల గురించి మాట్లాడే అర్హత జగన్ రెడ్డికి లేదన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిని ఏడే నెలల్లోనే రాష్ట్రానికి 6 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయి.జగన్ రెడ్డి నాసనం చేసిన విద్యుత్ రంగానికి నూతన సంస్కరణలు తీసుకువచ్చి చంద్రబాబు కాపాడారు అని అన్నారు.




# పార్థివ దేహానికి నివాళులర్పించిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



**దర్శి, స్వర్ణ సాగరం, జనవరి 6:**

దర్శి మండలం, చందలూరు గ్రామం లో మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు బావ సింగంశెట్టి నాగేశ్వరరావు రిటైర్డ్ (విఆర్ఓ) గత రాత్రి అనారోగ్యం తో మృతి చెందాగా విషయం తెలుసుకున్న దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ గురువారం చందలూరు చేరుకొని సింగంశెట్టి నాగేశ్వరరావు పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రఘాడ సానుభూతి తెలియజేసారు. వారితో పాటు మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, దర్శి నగరపంచాయితీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, వివిద హెూదాల్లో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

# నెల్లూరు రూరల్ డిఎస్పిని మర్యాదపూర్వకంగా కలిసిన గుంటగాని పేతురు

**కనిగిరి స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 06:**




నెల్లూరు జిల్లా నెల్లూరు రూరల్ డిఎస్పి ఘట్టమనేని శ్రీనివాస్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దళిత ఎస్సీ ఎస్టీ, బీసీ మైనారిటీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గుంటగాని పేతురు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా గుంటగాని పేతురు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంక్షేమ సంఘం ద్వారా పలు సమస్యలను డి.యస్.పి దృష్టికి తీసుకురావడం జరిగింది. అందుకు డి.యస్.పి సానుకూలంగా స్పందించి బాధితులకు అండగా ఉంటామని వారికి సత్వరమే న్యాయం జరిగేలా చూస్తామని పేర్కొన్నారు. అందుకు పేతురు సంఘం తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర దళిత ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పేతురు, రాష్ట్ర యువత అధ్యక్షులు గుంటగాని. రాంప్రసాద్ స్టేట్ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ బందేల ప్రభుదాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురహరి శ్రీనివాసులు, సంఘ సభ్యులు ఇందుకూరి అరవింద్ ఇతర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ సత్యసాయి జిల్లా మంత్రులకు సీఎం ర్యాంకులు



**ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 06:**

సీఎం చంద్రబాబు మంత్రులకు ర్యాంకులు ఇచ్చారు. గతేడాది జూన్ 12న మంత్రులుగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి డిసెంబర్ వరకు ఫైళ్ల క్లియరెన్స్ మంత్రుల పనితీరుపై సీఎం ఈ ర్యాంకులను ప్రకటించారు. ఇందులో శ్రీ సత్యసాయి జిల్లా మంత్రులు సత్య కుమార్ యాదవ్ 7, సవిత 11 వ ర్యాంకు పొందారు. ఇకపై ఫైళ్లను వేగంగా క్లియర్ చేయాలని సూచించారు.

# మాగుంట ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత్ సాగర్



**దర్శి, స్వర్ణ సాగరం, జనవరి 6:**

ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసుల రెడ్డి అపోలో హాస్పిటల్ లో బైపాస్ సర్జరీ చేయించుకున్నారన్న సమాచారంతో దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి గురువారం ఫోన్ కాల్ ద్వారా వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి ఎం పి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆపరేషన్ విజయవంతంగా పూర్తయిందని, ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి ఆరోగ్యంగా ఉండడంతో వారితో కూడా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, యువ నేత డాక్టర్ కడియాల లలిత్ సాగర్ ఫోన్ లో మాట్లాడారు. ఐసియు నుండి రూముకు మార్చాక ఒకటి రెండు రోజుల్లో చెన్నై వచ్చి స్వయంగా కలుస్తామని తెలిపారు. ఆపరేషన్ అనంతరం తీసుకోవాల్సిన డైట్ గురించి మందుల గురించి ఆయన తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి డాక్టర్ లక్ష్మి సంబంధిత డాక్టర్లతో కూడా మాట్లాడారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ ఎంపీ మాగుంట బైపాస్ ఆపరేషన్ విజయవంతమైందని ఆమె తెలిపారు. సర్జరీ విజయవంతం అవడం పట్ల ఆమె డాక్టర్లను అభినందించారు.

# వాహనాలు నడిపేటప్పుడు అప్రమత్తత, నియంత్రణ అవసరం



**ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 06:**

ధర్మవరం రోడ్డు పై వాహనాల్లో వెళ్ళేటప్పుడు వాహనంపై నియంత్రణ,రోడ్డుకు ఇరువైపులా అప్రమత్తతతో ఉండాలని, అప్పుడే ప్రమాదాలను నివారించేందుకు ఆస్కారం ఉంటుంది అని టూ టౌన్ సీఐ రెడ్డప్ప పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక రేగాటిపల్లి రోడ్డు నందు గల శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాలలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా కళాశాల విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిఐ రెడ్డప్ప ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు పూర్తి అయిన ప్రతి ఒక్కరూ లైసెన్సుకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.లైసెన్స్ లేనిదే రోడ్డు పై వాహనాలు నడపకూడదని,అలా వెళితే చట్ట ప్రకారం శిక్షార్హులు అవుతారని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ కరణం హర్షవర్ధన్ మాట్లాడుతూ ప్రమాదాలు జరిగినపుడు నేడు ఫోటోలు వీడియోలు తీసుకుంటూ ఉంటున్నారే తప్ప వారిని కాపాడే ప్రయత్నం ఎవరూ చేయటం లేదని ఇది చాలా బాధాకరమైన విషయం అని ఆయన పేర్కొన్నారు. అందుకే కేంద్ర ప్రభుత్వం గుడ్ సమారిటన్ పేరిట అవార్డులను తీసుకొచ్చిందని, ప్రమాద బాధితులకు సహాయం చేసే వారికి కేంద్రం ద్వారా రూ. 5000 రివార్డు ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి రమేష్, అధ్యాపకులు కృష్ణయ్య, హరీష్, శ్రీనివాసులు, శిరీష, బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సబ్సిడీ రుణాలు సద్వినియోగం చేసుకోండి

## మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్

**ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 06:**



ధర్మవరం పట్టణ పరిధిలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రభుత్వం వారు ప్రకటించిన సబ్సిడీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ, ఈ బీసీ, కమ్మ, రెడ్డి, ఆర్యవైశ్య, బ్రాహ్మణ, కాపు కార్పొరేషన్ల ద్వారా ఆన్లైన్ నందు దరఖాస్తు చేసుకున్న వారు తమ అప్లికేషన్లను ఒక చెట్టు జిరాక్స్ పత్రాలను ఈ నెల 10వ తేదీ సాయంత్రం 5:00 లోపు మునిసిపల్ కార్యాలయంలో గల హెచ్ –1 క్లర్కు రేవతీకు అందించాలని తెలిపారు. కావున అందరూ గమనించాలని వారు తెలిపారు.

# నేడే ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్ మేళా

**ప్రిన్సిపాల్ సురేష్ బాబు, జిల్లా నైపుణ్య అధికారి హరికృష్ణ**




**ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 06:**

ధర్మవరం పట్టణములోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈనెల 7వ తేదీ జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ జెవి.సురేష్ బాబు, ఏపీఎస్ఎస్డిసి జిల్లా నైపుణ్య అధికారి బి.హరికృష్ణ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్న నిరుద్యోగ యువకుల, యువతి కొరకు పట్టణంలోని తారకరామాపురం, గుట్ట కింద పల్లి లో గల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈ జాబ్ మేళాను ఉదయం 9 గంటలకు నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. మూడు కంపెనీల కొరకు ఈ ఉద్యోగమేల నిర్వహిస్తున్నామని, పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిప్లమా, డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేట్ పూర్తి చేసి, 18 నుండి 30 సంవత్సరాల లోపు ఉన్నవారు అర్హులని తెలిపారు. ఈ జాబ్ మేళాలో ఎంపికైన వారికి నెలకు 15 వేల రూపాయల నుండి 20వేల రూపాయల వేతనం ఉంటుందని తెలిపారు. అంతేకాకుండా ఉద్యోగాలకు ఎంపికైన వారు పెనుకొండ, బెంగళూరు లలో ఉద్యోగం చేయాల్సి ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు ఇంటర్వ్యూకు హాజరయ్యేవారు తమ బయోడేటా తో పాటు ఆధార్ కార్డు, విద్యా అర్హత పత్రాలు తీసుకొని ఉదయం 9 గంటలకు హాజరు కాగలరని వారు తెలిపారు. కావున జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు హాజరై ఉపాధి పొందగలరని వారు తెలిపారు. ఇతర వివరములకు సెల్ నెంబర్ 9182288465కు సంప్రదించాలని తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# శ్రీ ఉమా త్రిలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలకు తరలివ్వండి



**ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 06:**

ధర్మవరం పట్టణంలోని పేట బసవన్న కట్ట వీధి (తేరు ప్రక్కసందు) లోనీ శ్రీ త్రిలింగేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 8వ తేదీ శనివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ ఉమా త్రిలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు జేన్నే వెంకటేశు ఉపాధ్యక్షులు జేన్నే సురేష్ కుమార్ ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలో కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గంగపూజ, గణపతి పూజ, పుణ్యాహవాచనం, రుద్రాభిషేకం, అర్చకులచే వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలు నడుమ నిర్వహిస్తామని, తదుపరి 12 గంటల సమయంలో శ్రీ ఉమా త్రిలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలు సాంప్రదాయ పద్ధతిలో అర్చక బృందం సహకారంతో నిర్వహిస్తామని తెలిపారు. మధ్యాహ్నం 12 గంటల నుండి అన్నదాన కార్యక్రమం, తదుపరి సాయంత్రం గ్రామోత్సవం ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ మాసపల్లి సాయికుమార్ లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, కుళ్లాయప్ప, రాము, గోపాల్, శ్రీనివాసులు, గిరి, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# విందు కార్యక్రమానికి హాజరైన మడకశిర నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప



**అమరాపురం , స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 06:**

అమరాపురం మండలం అలదపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ ఈరన్న ఆహ్వానం మేరకు ఈరోజు గురువారం ఇంటి ఆవరణంలో విందు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై విందు స్వీకరించిన మడకశిర నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప. ఈ సందర్భంగా అలదపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులతో సమావేశమై పార్టీ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. వైఎస్ఆర్సిపి నాయకులకు కార్యకర్తలకు ఏ కష్టం వచ్చిన ఎల్లప్పుడు అండగా ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు హెచ్.బి నరసేగౌడ్, రాష్ట్ర కుంచిటిగా వక్కలిగా సంఘం అధ్యక్షులు రంగే గౌడ్, శ్రీ సత్యసాయి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు జమ్మనపల్లి నరసింహమూర్తి, మడకశిర ఎంపీపీ సత్యనారాయణ, బసవనపల్లి సర్పంచ్ నరసింహ మూర్తి, హనుమంతరాయప్ప , కదిరేపల్లి సర్పంచ్, టిడి పల్లి రంగనాథ్, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# గురు దక్షిణామూర్తి స్వామికి 32 పంచముఖ బంగారు హారం విరాళం అందజేసిన చైతన్య విద్యాసంస్థల చైర్పర్సన్

**స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిశ్వర స్వామి వారి దేవస్థానం లో ఉన్న శ్రీమేధా గురుదక్షిణామూర్తి స్వామికి శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్ పర్సన్ డాక్టర్ బొప్పన ఝాన్సీ లక్ష్మీబాయి సుమారు 8లక్షల విలువ గల 32 పంచముఖ రుద్రాక్షల బంగారు హారాన్ని శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిదేవస్థానం ఈవో టి.బాపి రెడ్డి కి విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం డిప్యూటీఈవో ఎన్.ఆర్ కృష్ణారెడ్డి,ప్రోటోకాల్ ఏ.ఈఓ విద్యాసాగర్ రెడ్డి, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# భూ ఆక్రమణలపై సమగ్ర సర్వే జరిపి చర్యలు చేపట్టాలి

**ప్రజాసంఘాల ఐక్యవేదిక కన్వీనర్ పిసి కేశవరావు**

**కనిగిరి స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 06:**

ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ ను కనిగిరి ప్రజాసంఘాల ఐక్యవేదిక కన్వీనర్ పీసీ కేశవరావు గురువారం ఆర్డిఓ కార్యాలయంలో కలిసి భూ అక్రమణాలపై చర్యలు చేపట్టాలని వినతి పత్రాన్ని అందజేశారు. కనిగిరి మునిసిపాలిటీ పరిధిలోని సర్వే నెం. 538, 540 లలో చెరువు అలుగు వాగును ఆక్షమించి బేస్ మట్టం నిర్మిస్తున్నారని తెలిపారు. కనిగిరి మునిసిపాలిటీ పరిధిలో సర్వే నెం. 493/బి రు లో య. 2-94 సెంట్లలో అలుగు వాగుకు పిల్లర్లు వేసిన షేక్ నల్ల గౌస్ పై విచారణ జరిపి, సర్వే చేసి చర్యలు తీసుకోవాలని కోరారు.కనిగిరి మునిసిపాలిటీ పరిధిలోని శంఖవరం రెవిన్యూ సర్వే నెం. 419 రు లో వాగును ఆక్రమించి మునిసిపాలిటీ అనుమతి లేకుండా వెంచర్ వేయడం జరిగినదన్నారు. కనిగిరి చెరువు వద్ద సాధన రెస్టారెంట్ నిర్వాహకులు వాగును ఆక్రమించి ప్లాట్లు పెట్టడం జరిగినది. అలుగు వాగు నీరు వెళ్ళుటకు అవకాశం లేక 2 నెలల క్రితం కురిసిన తుఫానుకు కాలనీ లోనికి వరద నీరు వెళ్ళిందన్నారు. కనిగిరి మునిసిపాలిటీ పరిధిలోని సర్వే నెం. 488 రు లో య. 6-78 సెంట్లు గల కుంటను ఆక్రమించి చదును చేసి ప్లాట్లు పెట్టుటకు సిద్దమౌతున్నారు. కనిగిరి మునిసిపాలిటీ పరిధిలోని శంఖవరం రెవిన్యూ సర్వే నెం. 191, 192, 193 లలో హైకోర్టులో స్టేటస్ కో వున్నప్పటికీ భూమిలో విద్యుత్ అధికారులు స్థంబాలు లైను వేయడం జరిగినదన్నారు. పై సమస్యలను రెవిన్యూ, ఇరిగేషన్, మునిసిపల్ అధికారులకు తెలియజేసినా ఒకరి పై ఒకరు చెప్పుకొని తప్పుకుంటున్నారన్నారు. గత నెలలో జరిగిన



రెవిన్యూ సదస్సులో కూడా అర్జీలు ఇవ్వడం జరిగినదనీ ఆక్రమణాలపై సర్వే చేయించి వాగులు, వంకలు, ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపై భూ కబ్జా కేసులు నమోదు చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే బషీర, టోపీ వలి, ఆర్ ఏడుకొండలు, పి నరేంద్ర, ముత్తుముల మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మన్ననలు పొందుతూ మెరుగైన పోలీసింగ్ సేవలు అందించటమే లక్ష్యం

**ఎస్పీ ఏ ఆర్ దామోదర్**

**పోలీస్ స్టేషన్లకు వచ్చే మహిళా పిర్యాదుదారుల పట్ల పాటించవలసిన ప్రవర్తన**

**ఫిర్యాదుల స్వీకరణ, వాటి సత్వర పరిష్కారంపై పోలీస్ సిబ్బందికి దిశా నిర్దేశం చేసిన ఎస్పీ**

**ఒంగోలు స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 06:**





ప్రజల మన్ననలు పొందుతూ మెరుగైన పోలీసింగ్ సేవలు అందించటమే లక్ష్యంగా గురువారం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులతో జిల్లా ఎస్పీ పోలీస్ కార్యాలయంలో నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పోలీస్ స్టేషన్లకు వచ్చే మహిళా పిర్యాదుదారుల పట్ల పాటించవలసిన ప్రవర్తన, ఫిర్యాదుల స్వీకరణ, వాటి సత్వర పరిష్కారం తదితర అంశాలపై దిశా నిర్దేశం చేసారు. ముఖ్యంగా ప్రతి ఒక్క పోలీస్ స్టేషన్లో ఉమెన్ హెల్ప్ డెస్క్ (మహిళా సహాయక కేంద్రం) అనే బోర్డులను ఏర్పాటు చేయాలని, ప్రతి పోలీసు స్టేషన్లోని రిసెప్షన్ కేంద్రం వద్ద మహిళా కానిస్టేబుల్ హెడ్ కానిస్టేబుల్ ఉండాలని, వచ్చిన మహిళా ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడుతూ వారిని కూర్చోబెట్టి, మంచినీరు వంటి తగిన సదుపాయాలు కల్పించి వారి యొక్క సమస్యలను సావధానంగా తెలుసుకోవాలని, వారి ఫిర్యాదులను రిసెప్షన్ రిజిస్టర్ లో నమోదు చేసుకోవాలని, ఆయా ఫిర్యాదులపై వారికి రసీదు కూడా అందజేయాలని, ఫిర్యాదులు అందిన వెంటనే అధికారులకు తెలియజేయాలని, వాటిని త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు ఉండాలని ఆదేశించారు. మహిళలు, పిల్లలపై వచ్చే ఫిర్యాదులపై అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, వారి యొక్క ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు ప్రస్తుత స్టేటస్ తెలియపరచాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. వారికీ సంబంధిత ముఖ్య చట్టాలు, ఈవ్ టీచింగ్, బాల్య వివాహాలు, మాదక ద్రవ్యాలు, సైబర్ నేరాలు అలాగే నూతన చట్టాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. పలు కేసులో బాధితులకు పరిహారాలు అదేవిధంగా చూడాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, డిసిఆర్బి సిఐ దేవ ప్రభాకర్, టిటిసి సీఐ షమీముల్లా, కమ్యూనికేషన్స్ సీఐ వెంకయ్య సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఇన్ఫినిటీ బాసట



**స్వర్ణ సాగరం-శ్రీకాళహస్తి**

తొట్టంబేడు మండలంలోని పెద్ద కన్నలి ప్రాథమిక, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ముంబై కి చెందిన ఇన్ఫినిటీ ఫిన్ కార్ప్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ బాసటగా నిలిచింది. ఆయా పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సౌకర్యార్థం సీఎస్ఆర్ కార్యక్రమం ద్వారా రూ. 1.50 లక్షలు విలువచేసే కుర్చీలు, టేబుల్స్, బీరువాలు, ఆర్వో వాటర్ సిస్టం, విద్యాసామగ్రిని పంపిణీ చేశారు. దేశవ్యాప్తంగా ఏడు రాష్ట్రాలలో హౌసింగ్ పై రుణాలిచ్చి తద్వారా పేద ప్రజల రుణ బాధలను ఇన్ఫినిటీ ఫిన్ కార్ప్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ తీరుస్తోందంటూ సీఈఓ, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీకాంత్ రవల్కర్ తెలిపారు. ఈ క్రమంలోనే తమ వంతుగా సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. ఎంపీడీవో సురేంద్రనాథ్, సంస్థ రీజనల్ సేల్స్ మేనేజర్ మోహన్, మురళి, శివ తదితరులు పాల్గొన్నారు.

# 90/1లోకి అక్రమంగా ప్రవేశిస్తే కఠిన చర్యలు



**స్వర్ణ సాగరం-శ్రీకాళహస్తి**

తొట్టంబేడు మండలంలోని రామచంద్రపురం రెవెన్యూలోని సర్వే నెం.90/1లోకి ఎవరైనా అక్రమంగా ప్రవేశిస్తే కఠిన చర్యలు తప్పవని తహశీల్దార్ మధుసూదనరావు హెచ్చరించారు. గురువారం ఆయన రెవెన్యూ సిబ్బందితో కలిసి 90/1లో నిర్మిస్తున్న అక్రమ కట్టడాన్ని పరిశీలించారు. వారికున్న రికార్డులను పరిశీలించారు. ఇది నిషిద్ధ ప్రదేశం కావడంతో ఇక్కడ ఎవరూ నిర్మాణాలు చేపట్టకూడదని స్పష్టం చేశారు. నిబంధనలు అతిక్రమిస్తే కూల్చివేతలతో పాటు కేసులు పెడతామని హెచ్చరించారు. వీఆర్వో గోపీనాధ్ తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యలు పరిష్కరించండి

**రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ కు పరిటాల శ్రీరామ్ విజ్ఞప్తి**

**తుంపర్తి రైతులకు న్యాయం చేయాలని మంత్రిని కోరిన శ్రీరామ్**

**గత ప్రభుత్వంలో వారికి తీవ్ర అన్యాయం జరిగిందన్న శ్రీరామ్**

**వెంటనే కలెక్టర్ కు ఫోన్ చేసిన మంత్రి అనగాని సత్యప్రసాద్**

**రైతులకు న్యాయం జరిగేలా నివేదిక సిద్ధం చేయాలని ఆదేశం**



**ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 06:**

ధర్మవరం నియోజకవర్గంలోని భూ సమస్యలను పరిష్కరించాలని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ కు టిడిపి ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా విజయవాడలోని మంత్రి క్యాంపు కార్యాలయంకి వెళ్లిన పరిటాల శ్రీరామ్ సత్య ప్రసాద్ దృష్టికి పలు సమస్యలను తీసుకెళ్లారు. ఇందులో తుంపర్తి భూ సమస్యలను మంత్రికి వివరించారు. ధర్మవరం రూరల్ మండల పరిధిలో గృహనిర్మాణాల కోసం సేకరించిన వ్యవసాయ పొలాలకు పరిహారం అందక గత ఆరేళ్లుగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తుంపర్తిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు చెందిన 90 మంది నిరుపేద కుటుంబాల నుంచి 2017 నవంబర్ 12న గృహ నిర్మాణాల కోసం 210 ఎకరాల భూమిని పోతులనాగేపల్లి రెవెన్యూ పరిధిలో సేకరించారన్నారు. ఒక ఎకరా పొలం 2 కోట్లు విలువ ఉన్న భూములకు, ఒక ఎకరాకు 5 లక్షల పరిహారం చెల్లిస్తామని చెప్పగా కొంతమంది రైతులు మాత్రం పరిహారం తీసుకోగా, మెజారిటీ శాతం రైతులు ఒప్పుకోకపోవడంతో ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా అడ్డుకున్న రైతులపై పోలీస్ కేసులు బనాయించిన విషయంపై న్యాయస్థానాన్ని ఆశ్రయించడం జరిగిందన్నారు. రైతులకు న్యాయం చేయమని ఆదేశాలు ఇచ్చిన విషయాన్ని కూడా వారు వివరించారు. అప్పటి నుంచి గత ప్రభుత్వం హయాంలో కూడా రైతులు స్థానిక తహసీల్దార్, ఆర్డీఓ, కలెక్టర్, సెక్రటేరియట్ చుట్టూ తిరిగిన వారికి న్యాయం జరగలేదన్నారు. అప్పట్లో ముఖ్యమంత్రిగా ఉన్న జగన్మోహన్ రెడ్డి ఆ ప్రాంతానికి వచ్చిన సమయంలో ఆయన వాహనశ్రేణికి ఎదురుగా వెళ్లి రైతులు తమకు జరిగిన అన్యాయాన్ని చెప్పే ప్రయత్నం చేశారు. కానీ అప్పుడు పోలీసులు వారిని రోడ్డుపైనుంచి అన్యాయంగా లాగేసారన్నారు. దీనిని మనసులో పెట్టుకున్న అప్పటి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి రైతులు పెట్టుకున్న దరఖాస్తు మెమో నెంబర్ ను రద్దు చేయించారని వివరించారు. అప్పట్లో బాధిత రైతులకు పూర్తిస్థాయిలో హామీ ఇచ్చామని చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత మీ సమస్యకు పరిష్కారం చూపిస్తామని భరోసా కల్పించమన్నారు. ఇది నమ్మి రైతులు అక్కడ బిజెపి అభ్యర్థి సత్య కుమార్ గెలుపు కోసం ఎంతో కష్టపడి పని చేశారన్నారు. ప్రస్తుతం ఆ రైతులు తమకు పూర్తిస్థాయి పరిహారం ఇస్తారని ఆశలు పెట్టుకున్నారని తెలిపారు. దీనిపై వెంటనే స్పందించిన మంత్రి శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ కు ఫోన్ చేయడం జరిగిందని, తుంపర్తి గ్రామ రైతులకు న్యాయం జరిగే విధంగా పరిహారం ఎంత ఇవ్వాలన్నదానిపై ఆరా తీస్తామన్నారు. దీనిపై మొత్తం నివేదిక సిద్ధం చేయాలని తెలిపారు. తుంపర్తి బాధిత రైతులకు న్యాయం చేస్తామని మంత్రి శ్రీరామ్ కు హామీ ఇచ్చారు.

# హంద్రీనీవా నీటి విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరి పై నిరసన చేపట్టిన వైస్సార్సీపీ నాయకులు

**ఆగళి స్వర్ణ సాగరం ఫిబ్రవరి 06**

దేశంలోనే అతి తక్కువ వర్షపాతం కురిసే ప్రాంతాలైన శ్రీ సత్యసాయి మరియు అనంతపురం జిల్లాలో ఎడారికరణ ప్రారంభమై ఉన్న ప్రాంతం ఈ ప్రాంత ప్రజలు త్రాగు సాగునీరుకు ప్రధాన వనరు హంద్రీనివా ప్రాజెక్ట్. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం హంద్రీనీవా ప్రాజెక్టు ప్రధాన కాలువకు లైనింగ్ చేయడానికి పూనుకుంది. ఈ కాలువ వెడల్పు చేయకుండా లైనింగ్ చేస్తే ఈ ప్రాంత ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. అందువలన రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను మరియు హంద్రీనీవా నీటి విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరి పై మడకశిర నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప ఆధ్వర్యంలో వైయస్ఆర్ సీపీ నాయకులు నిరసన తెలిపి అగలి వైయస్సార్ సర్కిల్ నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు ర్యాలీగా బయలుదేరి తాహసిల్దార్ కార్యాలయం వరకు వెళ్లి తహసీల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వైస్సార్సీపీ పార్టీ డిమాండ్లు దరఖాస్తు చేసిన ప్రతి రైతుకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని. మడకశిర ప్రాంతానికి ప్రస్తుతం ఉన్నటువంటి హంద్రీనీవా మడకశిర బ్రాంచ్ కెనాల్కు గొల్లపల్లి రిజర్వాయర్ నుండి నీరు రావాలంటే పెనుకొండ హిందూపురం ప్రాంతాల నుండి చుట్టుకొని రావాల్సి ఉంది దీనివలన మన ప్రాంతానికి నీళ్లు రావాలంటే చాలా కష్టం అందుకోసం వైఎస్ఆర్సిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మడకశిర కు బైపాస్ కెనాల్ మంజూరు చేసి టెండర్లు కూడా పిలవడం జరిగింది. ప్రస్తుత



కూటమి ప్రభుత్వం ఉన్న కాల్వ ద్వారా నీటిని అందించడానికి గాని ఈ బైపాస్ కెనాల్ గురించి కానీ పట్టించుకోవడం లేదు. అందుకోసం ఈ కార్యక్రమంలో మడకశిర బైపాస్ కాలువ 1500 క్యూసెక్కులతో ఆగలి మరియు అమరాపురం ఉపకాల్వలు 500 క్యూసెక్కుల సామర్థ్యంతో వెంటనే చేపట్టాలి అని ప్రస్తుత కూటమి ప్రభుత్వం హంద్రీనీవా ప్రధాన కాలువ ను రెండు జీవోలు ద్వారా ప్రస్తుతం ఉన్న కాలువ సామర్థ్యంతోనే (2500 క్యూసెక్కులు) లైనింగ్ చేయడానికి ఉత్తర్వులు ఇచ్చింది. ఇది అమలు అయితే ఎడారి ప్రాంతాలైన అనంతపురం శ్రీ సత్య సాయి జిల్లాలో పాలిట మరణ శాసనమవుతుంది. అందుకోసమే మనమందరం గట్టిగా హంద్రీనీవా కాలువను15000 క్యూసిక్కుల సామర్థ్యంతో ఏర్పాటు చేయాలని డిమాండ్, నాణ్యమైన అంతరాయాలు లేకుండా 9 గంటల పగటి పూట విద్యుత్తు సరఫరా చేయాలి. ఆగళి మండలానికి 132 కెవి సబ్ స్టేషన్ ను ఏర్పాటు చేయాలి. దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతుకు యుద్ధ ప్రతిపాదన ట్రాన్స్ఫార్మర్లు అవసరమైన ఇతర సామాగ్రిని అందించాలి. మన ప్రాంతాల జీవన్మరణ సమస్యలపై డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుంచిటిగా వక్కలిగా సంఘం అధ్యక్షుడు రంగే గౌడ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు జమ్మనపల్లి నరసింహమూర్తి, జిల్లా అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు సత్యనారాయణ, ఆర్గనైజేషనల్ సెక్రటరీ ఈ జయకుమార్, మండల కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్ రొల్ల ఎంపీపీ కవిత రంగే గౌడ్, లోకేష్ జిల్లా ఆర్గనైజేషన్ సెక్రెటరీ, కవిత సత్యనారాయణ ఎంపీపీ మడకశిర, రామిరెడ్డి మడకశిర మండలం కన్వీనర్, నరసింహారెడ్డి రొల్ల కన్వీనర్, మండల సోషల్ మీడియా కన్వీనర్ నందరాజనపల్లి సీ.కే.నారాయణ, వైస్ సర్పంచ్ మంజు,వార్డు మెంబర్ నందీష్ సచివాలయం కన్వీనర్ తిమ్మరాయప్ప, దేవరాజు, నాగరాజు, బోజేగౌడ్, హనుమంతు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సాయినాథునికి పూజలు...


**మందిర నిర్మాణకర్తలు ఉచ్చూరు హరనాథరెడ్డి, శోభారాణి**

**ఉభయ కర్తలు కట్టా విష్ణువర్ధన్ రెడ్డి, సాయి సుజనా రెడ్డి దంపతులు**

**350 మంది భక్తులకు అన్నదానం**

**స్వర్ణ సాగరం, ఓజిలి ఫిబ్రవరి 06:**

మండలంలోని మానమాల సాయిబాబా ఆలయంలో గురువారం భక్తులు సాయినాథుని కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం బాబాకు కాకడ హారతి మందిర నిర్మాణ కర్తలు ఉచ్చూరు శోభారాణి, హరనాథ్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో సాయిబాబా , దత్తాత్రేయ స్వామి, గణనాథుడు, మహాశివునికి వేద పండితుల ఆధ్వర్యంలో పూజలు చేశారు. బాబాను పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. నాయుడుపేట మండలం మేనకూరు గ్రామానికి చెందిన కట్టా విష్ణువర్ధన్ రెడ్డి, సాయి సుజనా రెడ్డి, కుమారుడు కట్టా సత్య సుధాకర్ రెడ్డి, కుమార్తె లక్ష్మీసాయి దంపతులు ఉభయ కర్తలుగా వ్యవహరించి 350 మంది గ్రామస్తులకు అన్న



సంతార్పణ నిర్వహించారు. సాయంత్రం సాయినాథుడి కి ధూప్ హారతి నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు. రాత్రి



భజన గీతాలు ఆలపించి పల్లకి సేవ నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# బీసీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తు గడువు పెంపు

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

**ఈ నెల 12 వరకూ దరఖాస్తుల స్వీకరణ**

**2 నెలల్లో యూనిట్లు గ్రౌండయ్యేలా చర్యలు**

**అర్హులకే ఆర్థిక చేయూతనివ్వండి : మంత్రి సవిత**

**విజయవాడ, 6 ఫిబ్రవరి 2025 :**



ప్రభుత్వమందిస్తున్న బీసీ కార్పొరేషన్ల రుణాలను అర్హులందరికీ అందజేయాలని, గడువులోగా యూనిట్లు గ్రౌండింగయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. లబ్ధిదారుల నుంచి వస్తున్న వినతులను దృష్టిలో పెట్టుకుని బీసీ, ఈడబ్ల్యూఎస్, కాపు సహా వివిధ కార్పొరేషన్ల ఆధ్వర్యంలో మంజూరు చేస్తున్న యూనిట్లకు దరఖాస్తుల గడవును ఈ నెల 12 వ తేదీన వరకూ పెంచుతున్నట్లు వెల్లడించారు. గురువారం విజయవాడ నగరం గొల్లపూడిలో ఉన్న బీసీ భవన్ లో రాష్ట్రంలో వివిధ బీసీ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లతో రుణాలు–సద్వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, వెనుకబడిన తరగతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని స్వయం ఉపాధి పథకాల కోసం రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. 2024–25 ఆర్థిక సంవత్సరం మరో 2 నెలల్లో ముగినుందని, తక్షణమే అర్హులను గుర్తించే ప్రక్రియ చేపట్టాలని స్పష్టంచేశారు. లబ్ధిదారుల ఎంపికలో అర్హులకు మాత్రమే ప్రాధాన్యమివ్వాలన్నారు. ప్రభుత్వం అందజేసే ఆర్థిక చేయూతను వినియోగించుకునేలా లబ్ధిదారుల్లో చైతన్యం కలిగించి, తక్షణమే యూనిట్లు గ్రౌండింగయ్యేలా చూడాలన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో కార్పొరేషన్లకు విధులతో పాటు నిధులు కూడా కేటాయించామన్నారు.

**12 వరకూ దరఖాస్తుల గడువు పెంపు**

లబ్ధిదారుల నుంచి వస్తున్న వినతులను దృష్టిలో పెట్టుకుని బీసీ కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి కల్పనకు స్వీకరిస్తున్న దరఖాస్తుల గడువును ఈ నెల 12 తేదీ వరకూ పొడిగిస్తున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. ఇదే విషయమై జిల్లాల్లో లబ్ధిదారులకు సమాచారమందించాలని సూచించారు. కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల జారీలో ఆలస్యం చోటుచేసుకోకుండా తహసీల్దార్లతో సమన్వయం చేసుకోవాలన్నారు. రాబోయే బడ్జెట్ లో బీసీ కార్పొరేషన్ల మరింత నిధులు కేటాయించేలా కృషి చేస్తామన్నారు. కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు వ్యక్తం చేసిన సమస్యలను సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్ల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి సవిత హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి సవితను కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు వీరంకి గురుమూర్తి, డూండీ రాకేశ్, నందం అబద్ధయ్య, సదాశివం, దేవేంద్రప్ప, కృష్ణంనాయుడు, చిలకలపూడి పాపారావు, సావిత్రి, పీవీజీ కుమార్, మళ్ల సురేంద్ర, కప్పట్రాల సుశీలమ్మ, పాలవలస యశస్విని, నరిసింహ యాదవ్ సహా పలువురు డైరెక్టర్లు పాల్గొన్నారు.

# ఏపీ క్యాబినెట్ నిర్ణయాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి

**సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ క్యాబినెట్ భేటీ**

**సమావేశం వివరాలు మీడియాకు తెలిపిన మంత్రి పార్థసారథి**

**రిజిస్ట్రేషన్ల కోసం అడ్వాన్స్ టైమ్ స్లాట్**

**రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద డైనమిక్ క్యూ మేనేజ్ మెంట్**

**విజయవాడ, 6 జనవరి 2025 :**



ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశం ముగిసిన అనంతరం మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వివరాలు తెలిపారు. ఏపీ నాలెడ్జ్ సొసైటీ కెపాసిటీ బిల్డింగ్–2025కి క్యాబినెట్ ఆమోదం తెలిపిందని వెల్లడించారు. గతంలో మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రం ఉండేదని, ఇప్పుడు కేంద్రం పాలసీలకు తగినట్టు ఏపీ రాజధాని అమరావతిలో అలాంటి సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఇక ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా పారిశ్రామికవేత్తలను ఆదుకునేలా ఎంఎస్ఎంఈ విధానంలో మార్పులకు ఆమోదం లభించిందని తెలిపారు. విద్యుత్ సహా పలు విభాగాల్లో ఇండస్ట్రియలిస్టులకు ప్రభుత్వం ప్రత్యేక రాయితీలు ఇచ్చేందుకు క్యాబినెట్ ఆమోదించినట్టు వివరించారు. "కోరమాండల్ సంస్థ కోరిన రాయితీ అంశానికి ఆమోదం తెలిపాం. తిరుమలలోని లడ్డూ తయారీ పోటులో 15 మంది సూపర్ వైజర్ల నియామకానికి ఆమోదం లభించింది. చెన్నై–బెంగళూరు పారిశ్రామిక కారిడార్ పరిధిలోని రైతులకు పరిహారంపైనా నిర్ణయం తీసుకున్నాం. బాధిత రైతులకు ఎకరానికి రూ.8 లక్షలు ఇచ్చేందుకు క్యాబినెట్ నిర్ణయించింది. రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ల కోసం అడ్వాన్స్ టైమ్ స్లాట్ పెడుతున్నాం. రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద డైనమిక్ క్యూ మేనేజ్ మెంట్ ఏర్పాటు చేస్తాం. పేదలకు ఇళ్ల విషయంలో గత వైసీపీ ప్రభుత్వం ఏమీ పట్టనట్టు వ్యవహరించింది. కూటమి ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవాలన్న దానిపై చర్చించాం. పోలవరం నిర్వాసితుల ఇళ్లు త్వరగా పూర్తిచేయాల్సి ఉంది. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. విద్యుత్ భారం ప్రజలపై పడకూడదని సీఎం చెప్పారు" అని మంత్రి పార్థసారథి వివరించారు.

# ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ గెలుపు మీ గెలుపు:ఉండవల్లి శ్రీ దేవి.

**విజయవాడ, 6 ఫిబ్రవరి 2025**



మైలవరం శాసనసభ సభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ గారి కార్యాలయం నందు గురువారం నిర్వహించిన గ్రాడ్యుయేషన్ ఎలక్షన్ కోఆర్డినేషన్ భాగంగా ఉండవల్లి శ్రీదేవి గారు పాల్గొని,ఆలపాటి రాజేంద్రప్రసాద్ గారి గెలుపు ప్రతి ఒక్కరి గెలుపుగా భావించి విజయం చేకూర్చాలన్నారు.ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు , కార్యకర్తలు, తెలుగు యువత, తదితరులు పాల్గొన్నారు..

# 115 బస్తాల రేషన్ బియ్యం పట్టివేత





**స్వర్ణసాగరం -శ్రీకాళహస్తి**

మండలంలోని తొట్టంబేడు పంచాయితీ ఈదులగుంట లో 115 బస్తాల రేసుల బియ్యం పట్టుకున్న సంఘటన చోటు చేసుకున్నది. వివరాల్లోకెళితే.... శ్రీకాళహస్తి పట్టణానికి ఆనుకొని ఉన్న ఈదులుకుంటలో ఓ వ్యక్తి ఇల్లు బాడుగకు తీసుకొని రహస్యంగా రేషన్ బియ్యాన్ని అక్కడ డంపు చేసి లారీలతో ఇతర రాష్ట్రాలకు తరలిస్తూ ఉండేవాడు. గురువారం రెవెన్యూ అధికారులకు రహస్య సమాచారం అందరంతో టూ టౌన్ సిఐ వెంకటేశ్వర్లు శ్రీకాళహస్తి సిఎస్ డిటి రవి గోడాం వద్దకు చేరుకొని ఆ గోడాం లో ఉన్న రేషన్ బియ్యాన్ని సీట్ చేసి శ్రీకాళహస్తి పట్టణంలోని రేషన్ దుకాణానికి వీఆర్వో దినేష్ తరలించారు.

# చిలమానుచేను పంచాయతీ అభివృద్ధికి కృషి





**పంచాయతీ కార్యదర్శి శ్రీలక్ష్మి**

**స్వర్ణ సాగరం ఓజిలి ఫిబ్రవరి 06:**

ఓజిలి మండలం చిలమానుచేను గ్రామంలో డి ఎల్ పీఓ రవీంద్రబాబు, ఎంపీడీవో విజయలక్ష్మి ఆదేశాలు మేరకు పంచాయతీ కార్యదర్శి శ్రీలక్ష్మి ముమ్మరంగా పారిశుద్ధ్య కార్యక్రమాలను గురువారం నిర్వహించారు. పంచాయతీలో నూతనంగా నియమించిన పారిశుద్ధ్య కార్మికులతో చెత్తను తొలగించి పరిశుభ్రం చేయించారు. ప్రజలు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా చెత్త కుండీలలో వేయాలన్నారు. పారిశుద్ధ్య కార్మికులు పంచాయతీలోని చెత్తను ఎప్పటికప్పుడు చెత్త సంపద కేంద్రాలు తరలించి ఎరువు తయారు చేయాలి అని చెప్పారు. పంచాయతీ అభివృద్ధికి గ్రామస్తులంతా కలిసి ఇంటి పనులు చెల్లించాలని తెలియజేశారు. తాగునీటి సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే అధికారులతో చర్చించి పరిష్కరిస్తామని తెలియజేశారు.

# 25న శ్రీకాళహస్తికి చంద్రబాబు రాక



**శ్రీకాళహస్తి, స్వర్ణసాగరం :**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ నెల 25వ తేదీ తిరుపతి జిల్లా శ్రీకాళహస్తికి రానున్నారు. శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని స్వామి అమ్మవార్లకు ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. ప్రతి యేటా మహాశివరాత్రి పర్వదినం ముందు రోజున ముక్కంటికి ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. 26న మహాశివరాత్రి పండుగ కావడంతో... 25న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. ఈ మేరకు దేవదాయశాఖ ముఖ్య కార్యదర్శి వినయ్ చంద్ బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో దేవదాయశాఖ మంత్రి లేదా జిల్లా ఇన్ ఛార్జి మంత్రి ప్రభుత్వం తరపున శ్రీకాళహస్తీశ్వరస్వామికి పట్టు వస్త్రాలు సమర్పించే వారు. అయితే ఈ ఏడాది పట్టు వస్త్రాల సమర్పణకు ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా వస్తుండటం విశేషం.

# ప్రభాస్‌కు జోడీగా సాయి పల్లవి



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ బిజీగా గడుపుతున్నాడు. రీసెంట్ గా రెండు బ్లాక్ బస్టర్స్ తో ఫుల్ జోష్ లో ఉన్నాడు రెబల్ స్టార్. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో వచ్చిన సలార్ సినిమా సంచలన విజయం సాధించింది. యాక్షన్ ఎంటర్టైనర్ గా తెరకెక్కిన ఈ సినిమా భారీ విజయాన్ని అందుకుంది. మరోసారి ప్రభాస్ సత్తా ఎంతో బాక్సాఫీస్ కు రుచి చూపింది సలార్ ఈ సినిమా దాదాపు రూ. 700కోట్లకు పైగా వసూల్ చేసింది. ఇప్పుడు ఈ సినిమాకు సెకండ్ పార్ట్ ను తెరకెక్కించనున్నారు. అలాగే నాగ్ అశ్విన్ దర్శకత్వంలో కల్కి సినిమా చేశాడు ప్రభాస్. ఇక ఈ సినిమా గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.. బాక్సాఫీస్ ను షేక్ చేసింది కల్కి.. ఏకంగా రూ. 1000కోట్లకు పైగా వసూల్ చేసి ఇండస్ట్రీ హిట్ గా నిలిచింది. ఇక ఇప్పుడు బ్యాక్ టు బ్యాక్ సినిమాల షూటింగ్స్ తో బిజీ బిజీగా గడుపుతున్నాడు ప్రభాస్. త్వరలోనే రాజా సాబ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. ఈ సినిమాకు మారుతి దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమాలతో పాటు సందీప్ రెడ్డి వంగతో స్పిరిట్, ప్రశాంత్ సలార్ 2, కల్కి 2 సినిమాలు చేస్తున్నాడు. వీటితో పాటు హనురాఘవపుడి దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నాడు. హను తెరకెక్కిస్తున్న సినిమాకు ఫౌజీ అనే ఆసక్తికర టైటిల్ పరిశీలిస్తున్నారు. ఈ సినిమా యుద్ధనేపథ్యంలో ఉంటదని టాక్. కాగా ఈ సినిమా పూజాకార్యక్రమం ఆ మధ్య మొదలైంది. త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ ను కూడా ప్లాన్ చేస్తున్నారు. అలాగే ఈ సినిమాలో హీరోయిన్ గా ఇమాన్వీ నటిస్తుందని కన్ఫార్మ్ చేశారు. అయితే ఇప్పుడు ఈ సినిమాలో మరో హీరోయిన్ కూడా నటిస్తుందని టాక్ వినిపిస్తుంది. ఫౌజీ సినిమాలో సాయి పల్లవి హీరోయిన్ గా నటిస్తుందని తెలుస్తుంది. పీరియాడిక్ కాన్సెప్ట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాలో ఫ్లాష్ బ్యాక్ స్టోరీలో హీరోయిన్ గా సాయి పల్లవి అయితే బాగుంటుందని భావించిన దర్శకుడు ఆమెను సంప్రదించినట్టు తెలుస్తుంది. మరి ఈ వార్తల్లో వాస్తవం ఎంత అన్నది తెలియాల్సి ఉంది. గతంలో హనురాఘవపూడి దర్శకత్వంలో సాయి పల్లవి పడిపడి లేచే మనసు సినిమా చేసిన విషయం తెలిసిందే..

# రూ.5000లతో ఇండియాకు వచ్చింది.. అవకాశాల పేరుతో మోసపోయి..

బాలీవుడ్ హీరోయిన్ నోరా ఫతేహి గురించి చెప్పక్కర్లేదు. ఎలాంటి బ్యాగ్రౌండ్ సపోర్ట్ లేకుండా కేవలం 5000లతో ముంబై చేరుకుని అవకాశాల కోసం ప్రయత్నించింది. కెరీర్ తొలినాళ్లల్లో ఎన్నో సవాళ్లు, అవమానాలు ఎదుర్కొని.. తన ప్రతిభతో మెప్పించింది. సినిమాల్లో స్పెషల్ సాంగ్స్ ద్వారా చాలా పాపులర్ అయ్యింది. తెలుగులోనూ పలు చిత్రాల్లోనూ స్పెషల్ సాంగ్స్ చేసి అలరించింది. అయితే ఈ హీరోయిన్ కెరీర్ తొలినాళ్లలో ఎన్నో అవమానాలు, విమర్శలు ఎదుర్కొంది. అనేకసార్లు అవకాశాల పేరుతో మోసపోయింది. సినిమాల్లో ఛాన్స్ అని చెప్పి.. చివరకు ఆ ఆఫర్ మరో అమ్మాయికి ఇచ్చి మోసం చేశారు మేకర్స్. అలాగే బాడీ షేమింగ్ కామెంట్స్ ఎదుర్కొంది. రూ.5000లతో ముంబై వచ్చి.. అవకాశాల కోసం ప్రయత్నాలు మొదలుపెట్టింది. సినీరంగంలో నటిగా వెలగాలని ఎన్నో ఆశలలతో చేతిలో రూ.5000లతో ముంబై చేరుకుంది. ఆమె ఇండో మొరాకో కెనడియన్. మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత తొమ్మిది మంది మానసిక రోగులు ఉన్న రోడ్డుపై బస చేసింది. బ్రెడ్స్, గుడ్లు తింటూ బ్రతికింది. కానీ ఇప్పుడు పాన్ ఇండియా సెన్సేషన్ అయ్యింది. ఇటీవల విడుదలైన తన సినిమా మడ్గావ్ ఎక్స్‌ప్రెస్ విజయంలో మునిగిపోయిన నోరా ఫతేహి, మషబుల్ ఇండియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన కెరీర్ తొలినాళ్లను గుర్తుచేసుకుంది. "నేను మూడు అపార్ట్‌మెంట్‌లో తొమ్మిది మంది మానసిక రోగులతో నివసించాను, అక్కడ నేను మరో ఇద్దరు అమ్మాయిలతో కలిసి గదిని పంచుకున్నాను. ఆ సమయంలో ఎన్నో బాధలు భరించాను. సినిమాల్లో ఆఫర్స్ కోసం తక్కువ పారితోషికం తీసుకోవడానికి రెడీ అయ్యాను. కొన్నిరోజులకు కేవలం గుడ్లు, బ్రెడ్స్ మాత్రమే తింటూ బతికాను. ఎన్నో ఆఫీసుల చుట్టూ తిరిగాను. అనేక అడిషన్స్ ఇచ్చాను. కానీ సినిమాలో ఛాన్స్ అని చెప్పి.. ఆ తర్వాత నా స్థానంలోకి మరో అమ్మాయిని తీసుకున్నారు. ఎన్నో అవమానాలు, తిరస్కరణలు, బాధాకరమైన అనుభవాలను ఎదుర్కొన్నాను " అంటూ చెప్పుకొచ్చింది. ఆ తర్వాత సినిమాల్లో ఆఫర్స్ అందుకుని అందం, అభినయంతో మెప్పించింది. దిల్బర్ పాటతో నోరా ఒక్కసారిగా ఫేమస్ అయ్యింది. దీంతో ఆమెకు హిందీలో వరుస ఆఫర్స్ వచ్చాయి. నోరా ఫతేహి ఎక్కువగా స్పెషల్ సాంగ్స్ ద్వారా అలరించింది.



# గోపీచంద్ పవర్ కంబ్యాక్ కోసం అభిమానుల ఎదురుచూపులు



మాచో స్టార్ గోపీచంద్ తన కెరీరులో బలమైన కంబ్యాక్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ మధ్య కాలంలో గోపీచంద్‌కు సరైన కంటెంట్ లభించకపోవడంతో అనేక సినిమాలు నిరాశపరిచాయి. దర్శకుడు శ్రీను వైట్లతో చేసిన 'విశ్వ' కూడా ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదు. 'భీమా' కమర్షియల్‌గా ఓకే అనిపించినప్పటికీ హిట్ ముద్ర పడలేదు. అటువంటి సినిమాలు 'రామబాణం', 'పక్కా కమర్షియల్', 'ఆరడుగుల బులెట్', 'చాణక్య', 'పంతం' వంటివి కూడా ఫలితాన్ని చూపించకపోయాయి. గోపీచంద్ తన పనిలో పూర్తి కష్టపడుతున్నప్పటికీ సరైన కథలు, స్క్రిప్ట్ దొరకడం లేదు. అయితే, తాజాగా గోపీచంద్ మరో రెండు డెంగి డైరెక్టర్ల ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని వార్తలు వస్తున్నాయి. ఒకవేళ ఈ ప్రాజెక్టులు పూజించబడితే, ఆయనకు సరైన కంటెంట్ లభించగలిగే అవకాశం ఉంది. మొదటి పేరు సంపత్ నంది. ఇంతకు ముందు ఆయనతో గోపీచంద్ చేసిన 'సీటీమార్' పెద్దగా ఆడలేదు. కానీ 'గౌతమ్ నందా' అనుకున్నంత విజయాన్ని సాధించలేకపోయింది. అయితే, సంపత్ మాస్ సినిమాలు, గోపీచంద్ కి సరిపోయే కథలతో ఉన్నాడని, అందుకే మూడవసారి ఈ కలయికలో పని చేయాలని నిర్ణయించుకున్నారని సమాచారం. ప్రస్తుతం సంపత్ నంది, హీరో శర్వానంద్ తో భారీ పాన్ ఇండియా చిత్రం చేస్తున్నాడు. అటువంటి సినిమా పూర్తయిన తర్వాత ఈ ప్రాజెక్టు మొదలవుతుందని అంచనా వేస్తున్నారు. రెండవ పేరు సంకల్ప్ రెడ్డి. ఆయన గతంలో 'ఘాజి' సినిమాతో మంచి పేరు సంపాదించుకున్నాడు. కానీ, 'అంతరిక్షం', 'ఐబీ 71' వంటి సినిమాలు అభిమానులను నిరాశ పరిచాయి. ఈసారి గోపీచంద్ కోసం సంకల్ప్ రెడ్డి పవర్ ఫుల్ బ్యాక్‌డ్రాప్‌లో పీరియాడిక్ కంటెంట్ సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. ఇదే ఇప్పుడు మొదలు కావొచ్చని అంటున్నారు.

# ఇండస్ట్రీకి దూరంగా పూనమ్ బజ్వా



వివిధ కారణాలతో సినిమా ఇండస్ట్రీకి దూరంగా ఉంటున్నప్పటికీ సోషల్ మీడియా ద్వారా ఫ్యాన్స్ తో నిత్యం టచ్ లో ఉంటారు కొందరు అందాల భామలు. అలా ఇప్పుడు కూడా ఓ తెలుగు హీరోయిన్ నెట్టింట గత్తర లేపుతోంది. అందం అభినయం ఉన్న కూడా అవకాశాలు మాత్రం అందుకోలేకపోతుంది. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? సినిమా ఇండస్ట్రీలో అందం అభినయం ఉండి అవకాశాలు రాక ఎదురుచూస్తున్న హీరోయిన్స్ చాలా మంది ఉన్నారు. అందం, నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నప్పటికీ ఛాన్స్ లు రాక ఇండస్ట్రీకి దూరం అయ్యారు. అలాంటి వారు చాలా మంది ఉన్నారు. వారిలో ఈ ముద్దుగుమ్మ ఒకరు. హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ ఆతర్వాత అంతగా గుర్తింపు తెచ్చుకోలేకపోయింది. దాంతో అవకాశాలు తగ్గి క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా చిన్న చిన్న పాత్రలు చేసింది. అయినా కూడా ఆశించిన స్థాయిలో గుర్తింపు తెచ్చుకోలేకపోయింది. ఆతర్వాత కోలీవుడ్ లో అదృష్టాన్ని పరీక్షించుకుంది. తమిళ్ లో వరుసగా సినిమాలు చేసింది. కానీ లాభం లేకుండా పోయింది. అలాగే కన్నడ, మలయాళంలోనూ ట్రై చేసింది. అయినా సక్సెస్ అవ్వలేదు. ఓ దర్శకుడిని రహస్యంగా పెళ్లి చేసుకొని వార్తల్లోనూ నిలిచింది. ఇంతకూ ఈ ముద్దుగుమ్మ ఎవరో తెలుసా.? చాలా మంది ముద్దుగుమ్మలు ప్రస్తుతం ఇండస్ట్రీకి దూరంగా ఉంటున్నారు. వారిలో పూనమ్ బజ్వా ఒకరు. నవదీప్ హీరోగా నటించిన మొదటి సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయ్యింది. ఆతర్వాత ప్రేమంటే ఇంతే అనే సినిమాలో నటించారు. ఆతర్వాత నాగార్జున హీరోగా నటించిన బాస్ సినిమాలో హీరోయిన్ ఫ్రెండ్ గా నటించింది. అలాగే అల్లు అర్జున్ నటించిన పరుగు సినిమాలో హీరోయిన్ సిస్టర్ గా నటించింది. ఇది కూడా చదవండి :ఆ హీరో ఎందుకూ పనికిరాడని వాళ్ల నాన్న తెగ బాధపడ్డాడు.. ఇంతకీ అతను ఎవరంటే ఆతర్వాత తమిళ్ లోనూ సినిమాలు చేసింది. అలాగే కన్నడ, మలయాళ భాషల్లోనూ సినిమాలు చేసింది. తెలుగులో చివరిగా బాలకృష్ణ నటించిన ఎన్.టి.ఆర్. కథానాయకుడు సినిమాలో కనిపించింది. ఈ సినిమాలో గారపాటి లోకేశ్వరి పాత్రలో నటించింది. ప్రస్తుతం ఈ చిన్నది అవకాశాలు లేక సోషల్ మీడియాతోనే ఎక్కువ సమయం గడుపుతుంది. తన గ్లామరస్ ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఇదిలా ఉంటే 'ఓం త్రీడి' సినిమాను తెరకెక్కించిన సునీల్ రెడ్డితో పూనమ్ కి రహస్యంగా పెళ్లి జరిగిందని వార్తలు వచ్చాయి. దీని పై క్లారిటీ లేదు. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ అమ్మడి ఫోటోలు, వీడియోలు తెగ వైరల్ అవుతున్నాయి.